
ఆటోమ్యుటేషన్‌కు అవాంతరాలు



- పట్టిపీడిస్తోన్న సాంకేతిక సమస్యలు
- పరిష్కారంపై అధికారుల్లో కొరవడిన స్పష్టత
- సీసీఎల్ఏ వద్దకు వెళ్లినా ఫలితం శూన్యం
- భూముల కన్వర్షన్‌కు యజమానుల తిప్పలు



గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): భూముల ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్య లు పట్టిపీడిస్తు న్నాయి. దీంతో పారిశ్రామిక అవసరాల కోసం వ్యవ సాయ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న యజ మానులు వ్యవ సాయేతర భూములు(నాలా) చార్జీలు చెల్లించేం దుకు వీలు కావడం లేదు. దీంతో అనుకున్న పరిశ్రమలను పెట్టలేకపోతున్నారు. మరోవైపు రిజిస్ట్రే షన్, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తోన్నారు. కలెక్టరేట్‌లో కొద్దిమంది ఉన్నతాధికారులకు తప్ప రెవెన్యూలో ఎవ్వరికి దీని పై స్పష్టమైన అవగా హన లేకపోవడంతో భూము ల కన్వర్షన్ కోసం వాటి యజమానులు నానా తిప్ప లు పడుతున్నారు. మంగళ గిరిలో ఓ సంస్థ నలు గురు డైరెక్టర్ల పేర్లతో నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఆ సంస్థ రిజిస్ట్రేషన్ చేసుకోగా ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ఆ ఫరంలోని నలుగురు పేర్లతో నాలుగు ఎకరాల చొప్పున అడంగల్‌లో 16 ఎక రాలుగా నమోదైంది. వెబ్‌ల్యాండ్‌లోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఆ ఫరం డైరెక్టర్లు తొలుత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సంప్రదించగా అక్కడి అధికారులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ వద్దకు పంపించారు. అక్కడి అధికారులు ఈ సమస్య తమది కాదని సీసీ ఎల్ఏ(భూ పరిపాలన ముఖ్య కమిషనర్) కార్యాల యానికి పంపించారు. వారు తిరిగి తహసీల్దార్ వద్దకు వెళ్లమన్నారు. ఇలా ఇప్పటికే ఆరు నెలలకు పైగా సమ యం గడిచింది. ఇలా ఆటోమ్యుటేషన్ సక్రమంగా జర గక గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆందోళన అవసరం లేదు : డీఆర్వో

ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు ఉన్నట్లు గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి అంగీకరించారు. మీ-సేవలో దరఖాస్తు చేసుకునేట ప్పుడే ఖాతాదారులు అందరి పేర్లతో కలిపి కాకుండా ఎక్కడో ఒక చోట భూమి విస్తీర్ణాన్ని పేర్కొంటున్నారని, దీనివల్ల ఆటోమ్యుటేషన్ సరిగా జరగక ఆ ఫరంలో ఎంతమంది ఉంటే అందరి పేర్ల మీద భూమి ఉన్నట్లు అడంగల్, వెబ్‌ల్యాండ్‌లోకి ఎక్కుతున్నదన్నారు. ఈ విషయాన్ని సీసీఎల్ఏకి నివేదించామని, ప్రస్తుతానికి పూర్తి వివరాల తో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఆర్డీవో ద్వారా జాయింట్ కలెక్టర్ లాగిన్‌కు వస్తుంద న్నారు. సవరణను చేసే అధికారం జేసీకి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

పేదలకు.. తోడ్పాటు



రాజధాని అమరావతి పరిధిలో భూమిలేని పేదల కు ఆర్థిక భరోసా కల్పిం చేందుకు సీఆర్‌డీఏ సిద్ధ మైంది. గతంలో కూలి పనులతో జీవనం సాగిం చే ఎందరో పేదలు ఉపాధి లేక అల్లాడుతున్నారు. ఆర్థిక సమస్యలతో జీవ నం కనాకష్టంగా మారింది. వీరి సంక్షే మానికి రీ సెటిల్ మెంట్ యాక్షన్ ప్లాన్ (ఆర్‌ఏపీ)కు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. కూలీల సొంతింటి కలను నెరవేర్చడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి కల్పనను మెరుగు పరచడంపై ప్రధానంగా దృష్టి సారించ నుంది. దీనికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించనుంది. రాష్ట్ర ప్రభుత్వం తర పున భూమి లేని పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది.

- ఆర్థిక భరోసాకు సీఆర్డీఏ ప్రణాళిక
- రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌కు శ్రీకారం
- రాజధానిలో భూమిలేని వారి సంక్షేమంపై దృష్టి
- పేదలకు సొంతిల్లు, విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు చర్యలు



(ఆంధ్రజ్యోతి, అమరావతి)

రాజధాని అమరావతిలో భూమి లేని పేదల కోసం రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(ఆర్ఏపీ)కి సీ ఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. అమరావతి ఇంటి గ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏఐ యూడీపీ) కార్యక్రమంలో అంతర్భాగంగా రీసెటి ల్‌మెంట్ పాలసీని రూపొందించిన సంగతి తెలి సిందే. ఇదేక్రమంలో భూమి లేని పేదల అభ్యు న్నతి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రీసెటిల్ మెంట్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. రాజ ధానిలో భూమిలేని పేదలను హౌస్ హోల్డ్ సర్వే ద్వారా గుర్తిస్తారు. 2015, ఆ తర్వాత వార్షిక కౌలు వంటి వాటిని కూడా సమీక్షిస్తారు. రాజ దానిలో అంతర్భాగంగా ఉన్న 29 గ్రామాల పరిధిలో భూమిలేని పేద లు జీవనోపాధిని కోల్పోతున్నారు. దీనిని దృష్టిలో (మిగతా 8వ పేజీలో)

బడ్జెట్‌లో కేటాయింపులు

2025-26 ఆర్థిక సంవత్సరానికి భూమిలేని రాజధాని పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.120.16 కోట్ల బడ్జెట్‌ను కేటాయిం చింది. ఒక్క పెన్షన్లకే రూ.114 కోట్లు, సోషియో ఎకనమిక్ సర్వే కు రూ.50 లక్షలు, సోషల్ ఆడిట్‌కు రూ.15 లక్షలు, ఎన్‌జీవో నియామకానికి రూ.39 లక్షలు, స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్స్‌కు రూ.10 లక్షలు, ఎస్‌ఏసీ సపోర్ట్‌కు రూ.5 కోట్లు, జాబ్‌మేళాల నిర్వహణకు రూ.2 లక్షలు చొప్పున బడ్జెట్ కేటాయించారు. భూమిలేని కార్మికుల డేటా కోసం సెప్టెంబరు 25 నాటికి సర్వే చేయాలని నిర్ణయించారు. చదువుకున్న పిల్లలకు స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ కోసం సంస్థల ఎంపికను అక్టోబరు, 2025 నాటికి పూర్తి చేయాలని, ప్రమాదకర పరిస్థి తుల్లో ఉన్న వారి కోసం సోషియో ఎకనమిక్ స్టడీని అక్టోబరు 2025కి పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రతి నెలా జాబ్ మేళాలు నిర్వహిం చాలని, ప్రతి త్రైమాసికానికి ఒక సారి కమ్యూనిటీ కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించాలని, ప్రతి వారం గ్రీవెన్స్ డేలను పెట్టి అర్జీలను స్వీకరించాలని నిర్ణయించారు.



కలెక్టరేట్‌లో బార్లకు లాటరీ తీస్తున్న అధికారులు

నాలుగు బార్లకే లాటరీ

- రేపటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి
- మిగిలిన బార్ల విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో 19 బార్లకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయగా నాలుగు బార్లకు మాత్రమే లాటరీ ప్రక్రి యను చేపట్టారు. శనివారం కలెక్టరేట్ వేదికగా లాటరీ ప్రక్రియను ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా నాలుగింటితోనే లాటరీ సరిపెట్టాల్సి వచ్చింది. లాటరీ తీసిన వాటిలో చీరాల, అద్దంకి పరిధిలో ఒక్కో బార్ ఉండగా, మిగిలిన రెండు గీత కార్మికులకు బాపట్ల, రేపల్లె పరిధిలో రాయితీపై కేటాయించినవి కావడం గమనార్హం. 15 బార్ల కేటాయింపు పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం తొలుత ప్రకటించినట్లు సెప్టెంబరు 1 నుంచి జిల్లావ్యాప్తంగా నూతన బార్ పాలసీ అమల్లోకి వస్తుందని ఎక్సైజ్ విభాగం తెలిపింది. లాటరీలో బార్ దక్కించుకున్న లైసెన్స్ దారులకు ప్రొవిజనల్ లైసెన్స్ జారీ చేస్తామని, దానితో సోమవారం నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బార్లను నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. కాగా జిల్లా వ్యాప్తంగా 19 బార్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తే గడువు ముగిసేనాటికి నాలుగింటితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వీటిలో రెండు గీత కార్మికులకు కేటాయిం చినవి కాగా అద్దంకి బార్‌కు లైసెన్స్ ఫీజు తక్కువ కావడంతో దర ఖాస్తుదారులు ముందుకు వచ్చారు. చీరాల బార్ ఒక్కటి మాత్రమే ప్రభుత్వం గరిష్ఠంగా లైసెన్స్ ఫీజు నిర్ణయించిన రూ.55 లక్షల ప్రకారం ఏర్పాటు కానుంది. మిగిలిన 15 బార్ల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళ్లనుందోననే ఉత్కంఠ నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జిల్లా అధికారి వెంకటేశ్వరరావు, సీఐ పి.గీతి క, పి.నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలపై ఆర్డీవో తనిఖీ

పుల్లరిపాలెంలో ఎక్సకవేటర్ స్వాధీనం

వేటపాలెం(చీరాల), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పుల్లరిపాలెం గ్రామ శివారులో అక్రమ ఇసుక తవ్వకాలను ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు శనివారం తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు మైనింగ్ విజిలెన్స్ అధికారులతో కలిసి ఆర్డీవో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఘటనా స్థలంలోని ఎక్సకవేటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక రవాణాపై కేసు నమోదు చేసి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ గోపీకృష్ణ, వీఆర్వో సత్యం, ఒంగోలు విజిలెన్స్ అధికారులు ఉన్నారు.



ఇసుక అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న ఎస్పీ తుషార్‌డూడి

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పోలీసు ఉద్యోగుల కుటుంబాలకు అం డగా ఉంటామని, వారి సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం పో లీసు వెల్ఫేర్ డేలో ఆయన విశ్రాంత ఉద్యోగులు, సర్వీస్‌లో ఉండి మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల తో సమావేశమయ్యారు. వ్యక్తిగత, కుటుంబ, పిల్లల చదువులు తదితర సమస్యలను తమదృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్‌నాయక్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ షేక్.మౌలుద్దీన్ పాల్గొన్నారు.

డీఎస్సీలో.. సర్టిఫికేట్లు

- వైకల్యం లేకున్నా ఉన్నట్లు ధ్రువీకరణ
- కానిస్టేబుల్‌గా చేస్తూ బీపీఈడీ కోర్సు చేసినట్లు..
- సర్టిఫికెట్ల పరిశీలనలో వెలుగులోకి వస్తున్న బోగస్ పత్రాలు
- వీటిపై పూర్తిస్థాయిలో పరిశీలనకు విద్యాశాఖ సన్నాహాలు



సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు (పాతచిత్రం)

గుంటూరు(విద్య), ఆగస్టు 30 (ఆంధ్ర జ్యోతి): వైకల్యం లేకపోయినా దివ్యాంగుల మని.. ప్రభుత్వం ఉద్యోగం చేస్తూ బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు చేసినట్లు.. సర్టిఫికెట్లు సమర్పించి మెగా డీఎస్సీలో ఉపా ధ్యాయ ఉద్యోగం కోసం కొందరు ప్రయత్నిం చారు. అయితే ఆయా బోగస్ పత్రాలను విద్యా శాఖ అధికారులు గుర్తించి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా వివిధ విభాగాల్లో దాదాపు 1600 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 28, 29 తేదీల్లో గుంటూరులోని ఏసీ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని విద్యాశాఖ నిర్వ హించింది. ఈ క్రమంలో కొందరు అభ్యర్థుల బోగస్ బాగోతాలు వెలుగుచూశాయి. బోగస్ ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలనకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. వైకల్యం లేకుండా ఉన్నట్లు చూపి ఆ విభాగంలో పోస్టు లకు ఎంపికైన అభ్యర్థులపై విచారణ చేయా లని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 మందికిపైగా వివిధ విభాగాల్లో వైకల్య విభా గంలో టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. వీరిలో ఎంతమంది బోగస్ సర్టిఫికెట్లు పెట్టారనేది దర్యాప్తులో వెల్లడికానున్నది.

అయితే ఉద్యోగం వద్దులే..

ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఓ స్టేషన్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ అభ్యర్థి బీపీఈడీ పూర్తి చేసినట్లు డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్నాడు. పరీక్ష కూడా రాసి ఉత్తీర్ణత సాధించి బీపీఈడీ విభాగంలో పోస్టు దక్కించుకున్నాడు. అయితే కానిస్టేబుల్ ఉద్యో గం చేస్తూ బీపీఈడీ కోర్సు చేయకూడదు. ఈ క్రమంలో ఉద్యోగం చేస్తూ ఆ కోర్సు ఎలా చేశా వని డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనలో అధికారులు ప్రశ్నించడంతో అతడు ఖంగుతిన్నాడు. తాను ఉద్యోగంలో చేరడం లేదంటూ విద్యాశాఖకు లేఖ సమర్పించి సర్టిఫికెట్ల పరిశీలన నుంచి అతడు తప్పుకున్నట్లు సమాచారం.

వైద్యుల పరిశీలనలో వెలుగులోకి..

అంగవైకల్యం లేకపోయినా కొందరు సర్టిఫి కెట్లు తెచ్చుకున్నట్లు (మిగతా 8వ పేజీలో)

ప్రలోభాలకు లొంగకుండా ఇవ్వాలి

- ముందస్తు ఎరువుల నిల్వలకు చెక్ చెప్పాలి
- అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే ఆనందబాబు ఆదేశాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్రలోభాలకు లొంగకుండా రైతు లకు ఎరువులు ఇవ్వాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధికారులను ఆదేశించారు. వేమూరు రోశయ్య మీటింగ్ హాలులో ఎరువుల కొరతపై అధికారులతో శనివారం ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద రైతులు కొందరు ముందస్తుగా ఎరువులను కొనుగోలు చేసుకుని నిల్వ చేశారని అనేకమంది రైతులు తనకు ఫోన్లు చేసి చెప్పారని, ఇలాంటి విధానానికి చెక్ పెట్టాలన్నారు. రైతులకు సహ కరించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే ఆయా అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాల వల్ల ఎరువుల సమస్య ఏర్పడి న మాట వాస్తవమేనని అయితే ప్రణాళికాబద్ధంగా సరఫరా చే యాలన్నారు. మండలాల వారీగా సరఫరా, విక్రయాలపై ఏడీఏలు నివేదిక ఇస్తే కలెక్టర్‌తో చర్చించి ఎరువుల కోటా విడుదలకు చర్యలు తీ సుకుంటామన్నారు. సొసైటీల ద్వారా సరఫరా చేసే ఎరువులు విషయం లో కూడా పక్షపాత వైఖరి అవలంబించవద్దన్నారు. లక్షా 15 వేల ఎకరా ల్లో ఖరీఫ్ సాగు అవుతుండగా, 4 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సర ఫరా అయినట్లు అధికారులు తెలిపారు. ఇంకా 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవస రం ఉందన్నారు. ప్రైవేట్ దుకాణాల్లో ని ల్వలను తనిఖీల ద్వా రా గుర్తించి నివేదిక లు సమర్పించాలన్నా రు. ఎరువులను ఎ క్కువ ధరకు అమ్మితే తక్షణమే లైసెన్స్‌లు రద్దు చేయాలని ఆదేశించారు.

అమృతలూరు ఏవోపై ఆగ్రహం

అమృతలూరు ఏవో తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసై టీ కన్నా ఎక్కువగా దుకాణాలకు ఎరువులను ఇప్పించి అధిక ధరకు అమ్మేలా ప్రోత్సహిస్తుండటంపై ప్రశ్నించారు. సమీక్షలో ఏడీఏలు లక్ష్మీ, ధనరాజ్, ఏవోలు ప్రేమ్‌సాగర్, భరత్, ఆదాంబాబు, నరేంద్ర, బ్రహ్మారెడ్డి, బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజ యబాబు, యార్డు చైర్‌పర్సన్ పూర్ణకుమారి, మైనేని మురళీకృష్ణ, మైనారి టీ సెల్ నాయకులు హనీఫ్, రైతు విభాగం నాయకులు అమ్మిశెట్టి కిశోర్ బాబు, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, టీడీపీ నాయకులు ఎల్లారె డ్డి, శివారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు.. అన్యాక్రాంతం

చీరాల, పేరాల, వేటపాలెంలో పెట్రేగుతున్న అక్రమార్కులు

చీరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఆక్రమణదారులు యథేచ్ఛగా హద్దులు ఏర్పరుచుకుని శాశ్వత కట్టడాలు నిర్మించుకుంటున్నారు. ఆయా భూములపై అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమార్కులకు అవకాశం కలిసొచ్చింది. చాలావరకు ఆక్రమించి శాశ్వత కట్టడాలు నిర్మించుకుం టు న్నారు. మరి కొందరైతే ఏకంగా విక్రయాలు జరుపుకుని సొమ్ము చేసుకు న్నారు. పట్టణంలోని ఏరియా వైద్యశాల సమీపంలో పేరాల మదన గోపాలస్వామి దేవస్థానానికి సంబంధించి సర్వే నెంబరు 489లో 7.36 ఎకరాల భూమి ఉంది. ఇందులో 2 ఎకరాలు టీటీడీ కల్యాణ మండపాని కి ఇచ్చారు. మిగిలిన 5.36 ఎకరాలు భూమి అభివృద్ధికి 1995లో దేవదా య శాఖకు అప్పగించినట్లు భక్తులు చెబుతున్నారు. అయితే దీని బాగో గులు విషయంలో ఆ శాఖ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమ ర్శలు ఉన్నాయి. పేరాలలోని పునుగు రామలింగేశ్వర స్వామి దేవస్థానం భూమి ని కొందరు ఆక్రమిస్తున్నారు. వేటపాలెంలో కొన్నిచోట్ల కొందరు శాశ్వత భవనాలు నిర్మించుకున్నారు. దేవదాయ భూములు ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తుంటే వాటికి సంబంధించి కరెంటు మీటరు, ఇంటి పన్నులు కేటా యించడంపై పలు అనుమానాలకు దారి తీస్తుంది. స్థలానికి సంబంధిం చి పూర్తి స్థాయిలో హక్కు పత్రాలు ఉంటేనే పొజిషన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు మున్సిపల్ అధికారులు ఏవిధంగా ఈ ఆక్రమణదారులకు ఎన్‌వోసీలు ఇస్తున్నారో అంతు బట్టడంలేదు.



టీటీడీ కళ్యాణ మండపం పరిధిలోని ఖాళీ భూమి

ఆక్రమణలు జరిగింది వాస్తవమే

జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల గతంలోనే ఆక్రమణలు జరిగింది వాస్తవ మే. వీటిపై ఈ ఏడాది జూన్‌లో సమావేశం జరిగింది. ఆక్రమణల వివ రాలను ఇప్పటికే ఉన్నతాధికారులకు అందజేశాం. అందుకు సంబం ధించి జిల్లా మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. చర్యలు తప్పక ఉంటాయి.

- సూర్య ప్రకాశరావు, అసిస్టెంట్ కమిషనర్, దేవదాయశాఖ

పొగాకు రైతులను ఆదుకోవాలి

- మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ విజయసునీత
- కలెక్టర్‌తో కలిసి పొగాకు కొనుగోళ్ల పరిశీలన

పర్చూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పొగాకు సంక్షోభం నుంచి రైతులను ఆదుకునేలా కొనుగోళ్లు చేపట్టాలని ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, ఎస్‌డబ్ల్యూసీ ఎండీ విజయసునీత



పొగాకును పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయసునీత, కలెక్టర్ వెంకటమురళి

తెలపారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పొగాకు బేళ్లతో పాటు, కొనుగోళ్ల ప్రక్రియను ఆమె కలెక్టర్ వెంకటమురళితో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం గోదాముల్లో నిల్వ, ప్రాసెసింగ్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా విజయసునీత మాట్లాడుతూ కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నిల్వ సామర్థ్యం స్థానికంగా లేకపోతే పొరుగు జిల్లాలోని గోదాములకు తరలించా లన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు ధ్రువీకణ పత్రాలు, వారి బ్యాంకు ఖాతాల పరిశీలన పూర్తి అయితే నగదు జమ చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్‌బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియను సెప్టెంబరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 6,396 మంది రైతుల నుంచి 42 పొగాకు కొనుగోలు కేంద్రాల ద్వారా 9,900 టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేశామన్నారు. ప్రతీ రోజు 300 మంది రైతుల నుంచి 600 టన్నుల పొగాకు కొనుగోలు చేయాలని అధికారులకు తెలిపారు. బర్లీ పొగాకు నిల్వకి 18 గోదాములను గుర్తించామన్నారు. ప్రకాశం, గుంటూరు,కృష్ణా జిల్లాల్లోని సీఎస్‌పురం, దర్శి, గన్నవరం, జగ్గయ్యపేట, పిడుగురాళ్ల, నడికుడి గోదాములకు పొగాకును తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, అద్దంకిలోని తమ్మవరం, కొరిశపాడులోని గోదాములు నిండాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఆర్జేడీ కె.శ్రీనివాసరావు, ఆర్‌డీడీ ఎం.దివాకర్, జిల్లా అధికారి కె.రమేష్ బాబు, ఎంఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్క్‌ఫెడ్ డీఎం.కరుణశ్రీ, ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దారు పి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ఐదేళ్ల పబ్లిక్ పాలసీ కోర్సు దరఖాస్తు గడువు పొడిగింపు

పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య బ్రహ్మజీరావు



ఏఎన్‌యూ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2025- 26 విద్యాసంవత్సరానికి ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎం.ఏ పబ్లిక్ పాలసీ (బి.ఏ, ఎం.ఏ.) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువును అపరాధ రుసుం లేకుండా సెప్టెంబరు 6వ తేదీ వరకు పొడిగించి నట్లు పీజీ ప్రవేశాల సంచాలకుడు ఆచార్య బ్రహ్మజీరావు శనివారం తెలిపారు. రూ. 1000 అపరాధ రుసుముతో సెప్టెంబరు 9వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన చెప్పారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష అదే నెల 10వ తేదీన జరుగుతుందని ఆయన తెలిపారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ సమన్వయంతో నిర్వహిస్తోన్న ఈ కోర్సును ఇంటర్మీడియట్ అనంతరం సివిల్ సర్వీసెస్ (యుపీఎస్‌సి)తో పాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు 9030088685, 0863-2346138, 2346171 నంబర్లకుగానీ, ఏఎన్‌యూ వెబ్‌సైట్‌తో పాటు విశ్వవిద్యాలయంలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని బ్రహ్మజీరావు పేర్కొన్నారు.

కృష్ణానదిలో మునిగి వ్యక్తి మృతి

అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. అమరావతికి చెందిన షేక్ సుభాని (37) తన భార్యకు టైఫాయిడ్ జ్వరం రావడంతో నెమలికల్లుకు తీసుకొచ్చి ప్రభుత్వాసుపత్రిలో చూపించాడు. అనంతరం ఆసుపత్రికి సమీపంలోని పుష్కర స్నానఘాట్ వద్దకు స్నానం చేసేందుకు వెళ్లాడు. అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది నదిలోకి దిగవద్దని హెచ్చరించగా దిగువున ఉన్న స్మశాన ఘాట్ వద్దకు వెళ్లి నదిలో దిగి ఈత కొడుతూ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మృతుడికి ఇద్దరు పిల్లలున్నారు.

సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీరు విడుదల



విజయపురిసౌత్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో శనివారం ప్రాజెక్టు అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.70 అడుగులుగా ఉందని, ఇది 303.94 టీఎంసీలకు సమానమని వారు చెప్పారు. కుడి కాలువ ద్వారా 8,529 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4,881 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,617 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 26 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,01,604 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తంగా 2,50,731 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. శ్రీశైలం నుంచి 2,50,731 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది.

పులిచింతల ప్రాజెక్టులో 39.21 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 39.21 టీఎంసీల మేర నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి మరో 2,34,321 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోందని ఆయన చెప్పారు. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 క్యూసెక్కులు, ఆరు గేట్ల ద్వారా 1,96,650 క్యూసెక్కులు, మొత్తంగా 2,13,650 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఏఈ రాజు తెలిపారు.

పులిచింతలకు 2,31,899 క్యూసెక్కులు విడుదల



16 గేట్ల స్పిల్‌వే ద్వారా విడుదలవుతున్న నీరు

రెంటచింతల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ నుంచి పులిచింతలకు 2,31,899 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం చెప్పారు. టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 15 గేట్లను 3 మీటర్లు, 1 గేట్‌ను 1 మీటర్ మేర ఎత్తి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఎగువన ఉన్న సాగర్ నుంచి 2,35,117 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తోందని చెప్పారు. రిజర్వాయర్‌లో 74.57 మీటర్ల మేర నీరుందని ఇది 6.4550 టీఎంసీలకు సమానమని తెలిపారు. ప్రస్తుతం విద్యుదుత్పత్తి జరగడం లేదని వారు చెప్పారు.

ఓవరాల్ ఛాంపియన్ భోపాల్ నవోదయ

● ముగిసిన జాతీయ యోగా పోటీలు



ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన భోపాల్ రీజియన్ విద్యార్థులు

చిలకలూరిపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన నవోదయ విద్యాలయాల జాతీయ యోగా పోటీలు శనివారం ముగిశాయి. దేశంలోని 8 నవోదయ రీజియన్ల నుంచి 336 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో భోపాల్ నవోదయ విద్యార్థులు ప్రథమ స్థానంతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ రీజియన్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. జైపూర్ రీజియన్ విద్యార్థిని సోహన్ సుమన్ ఉత్తమ యోగిగా, భోపాల్ రీజియన్ విద్యార్థిని సమిష్టాదాస్ ఉత్తమ యోగినిగా నిలిచారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థి, తమిళనాడు ప్రభుత్వ సెక్రటరీ (ఐఏఎస్) రాఘవరావు మాట్లాడుతూ, విద్యార్థులకు లక్ష్యం బలంగా ఉండాలని, దాన్ని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని అన్నారు. జాతీయ సమైక్యతకు నవోదయ విద్యాలయాలు గొప్ప సాధనాలని చెప్పారు. తాను ఐఏఎస్ ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు ఉత్తర భారత విద్యార్థి ఒకరు "మా తెలుగు తల్లికి మల్లెపూదండ గితం రాసుకుని" పాడుతూ ఉండడం చూశానని ఈ సందర్భంగా రాఘవరావు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జవహర్ నవోదయ హైదరాబాదు రీజియన్ సహాయ కమిషనర్ డి. చక్రపాణి, విశ్రాంత సహాయ కమిషనర్ ప్రభాకర రెడ్డి, పూర్వ విద్యార్థి డాక్టర్ రాజశేఖర్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, సాంబయ్య పాల్గొన్నారు. కాగా, ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభించి క్యారమ్స్ ఆడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలన్న ఆలోచనలో సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక సీఆర్ క్లబ్‌లో రెండు రోజుల రాష్ట్ర రెండవ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. 26 జిల్లాల నుంచి వచ్చిన 170 మంది క్రీడాకారులను ఆయన అభినందించారు. క్యారమ్స్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మాల్దీవుల్లో 7వ క్యారమ్ ప్రపంచ కప్ స్విస్ లీగ్ ఈవెంట్‌కు ఎంపికైన సీహెచ్ జనార్దన్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్తిపాటి విజ్ఞప్తి మేరకు సీఆర్ క్లబ్ యాజమాన్యం జనార్దన్‌రెడ్డికి రూ. లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, కోశాధికారి మక్కెన నరసింహారావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, ఆంధ్ర రాష్ట్ర క్యారమ్ సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్కే అబ్దుల్ జలీల్, జిల్లా క్యారమ్ సంఘం అధ్యక్షుడు చల్లగుంట్ల అజయ్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, టోర్నమెంట్ అబ్జర్వర్ గద్దె వేణు, చీఫ్ రిఫరీ డాక్టర్ సాజిదా పాల్గొన్నారు. విజేతలకు ట్రోఫీలతో పాటు రూ.30 వేల నగదు బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు.

అసైన్డ్ భూముల అర్జీలను జాగ్రత్తగా పరిష్కరించాలి

● సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు



సీఆర్‌డీఏ అధికారులతో సమావేశమైన కమిషనర్ కన్నబాబు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని అమరావతిలో భూసమీకరణ పథకం కింద రైతులిచ్చిన అసైన్డ్ భూముల అర్జీలను జాగ్రత్తగా పరిష్కరించాలని ఏపీసీఆర్‌డీఏ కమిషనర్ కె. కన్నబాబు అధికారులను ఆదేశించారు. శనివారం గుంటూరు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ, అసైన్డ్ భూముల పూర్వపరాలన్నింటినీ రికార్డులపరంగా పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ జారీకి చర్యలు చేపట్టాలన్నారు. ఇతర పెండింగ్ అంశాలపై కూడా ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబు అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, గుంటూరు ఆర్‌డీవో కె. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

రెండు పళ్ల విభాగంలో ప్రత్తిపాడు ఎడ్ల సత్తా

● హోరాహోరీగా కొనసాగుతున్న బండలాగుడు పోటీలు



రెండు పళ్ల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎద్దులు

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు మెమోరియల్ జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రత్తిపాడులో హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండో రోజు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎద్దులు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఇందులో ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజియ్య చౌదరికి చెందిన ఒక ఎద్దు, ఇక్కుర్తి రావిపాడుకు చెందిన మనోజ్ చౌదరి ఎద్దుల జత 3,540.6 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. కడప జిల్లా పెదముడియం మండలం పాలూరు గ్రామానికి చెందిన వెంకట హేమలతారెడ్డి ఎద్దుల జత 3,356 అడుగుల దూరం బండను లాగి ద్వితీయ స్థానంలో నిలవగా, బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన లీలా సాయి మనోహర్ ఎద్దుల జత 3,192.8 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచింది. పల్నాడు జిల్లా అమరావతి మండలం జిడుగు గ్రామానికి చెందిన భూపన శ్రీనివాసరావు, బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామానికి చెందిన గౌరు కార్తికేయ ఎద్దుల జతలు 3,106 అడుగుల దూరం బండను లాగి ఐదో స్థానంలో నిలిచాయి. గెలిచిన ఎద్దుల యజమానులకు కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు.

నాలుగు పళ్ల విభాగంలో సత్యసాయి జిల్లా ముందంజ

నాలుగు పళ్ల విభాగంలో సత్యసాయి జిల్లా చెన్నకొత్తపల్లి మండలం, పుల్లేటి కొత్తపల్లికి చెందిన బచ్చల భాస్కరరెడ్డి ఎద్దుల జత ప్రథమ స్థానంలో నిలవగా, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, పొట్లపాడు గ్రామానికి చెందిన మేడిగం హర్షవర్ధన్ ఎద్దుల జత ద్వితీయ స్థానంలో, ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బసన్నపల్లి గ్రామానికి చెందిన వెనిగండ్ల శ్రీనివాసరావు ఎద్దుల జత మూడవ స్థానంలో నిలిచాయి. మొత్తం 14 జతలు ఈ పోటీలలో పాల్గొన్నాయి.

సెకండరీ వైద్యశాలల్లో.. ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు మెడికల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాపట్ల, నరసరావుపేటలోని సెకండరీ ఆరోగ్య వైద్యశాలల్లో గల డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్లలో ఒప్పంద సేవల పద్ధతిలో పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెకం డరీ హెల్త్ జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెం బర్ మూడో తేదీ నుంచి 16వ తేదీ లోపు పంపాలని చెప్పారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ ఆరోగ్య వెబ్‌సైట్‌ను అభ్యర్థులు సందర్శించాలని ఆయన సూచించారు.

కాల్వలో ఈతకు వెళ్లి బాలుడి మృతి

దుగ్గిరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలో ఈత కొట్టేందుకు వెళ్లి ఓ బాలుడు మృతి చెందాడు. రేవేంద్రపాడు కు చెందిన షేక్ ఇమ్రాన్ (13) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. శనివారం తోటి విద్యార్థులతో కలిసి ఈత కొట్టేందుకు బకింగ్‌హామ్ కాల్వకు వెళ్లాడు. కాల్వలో దిగిన ఇమ్రాన్‌కు ఈత రాకపోవ డంతో మునిగి మృతి చెందాడు. గ్రామస్థులు సుమారు అరగం టపాటు గాలించి ఇమ్రాన్ మృతదేహాన్ని కనుగొని తల్లిదండ్రు లకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.

వివాహిత ఆత్మహత్య

మాచర్ల రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణాలతో ఉరివేసుకొని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మాచర్ల మండలంలోని జమ్మలమడకలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. జమ్మలమడక గ్రామానికి చెందిన కూరాకుల నాసరమ్మ (54) కొంతకాలంలో అనారోగ్యంతో బాధపడుతోంది. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న మాచర్ల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో బీహార్ కార్మికుడు మృతి

తెనాలి క్రైం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఖాజీపేటలో బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు శనివారం మృతి చెందాడు. బిహార్‌కు చెందిన ఓంప్రకాష్ (41) కుటుంబం గత నాలుగు సంవత్సరాలుగా ఖాజీపేటలోని ఓ ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌లో పని చేస్తోంది. శనివారం మిషనరీ వద్ద పని చేస్తున్న సమయంలో ఓంప్రకాశ్ విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. గుర్తించిన తోటి కార్మికులు వెంటనే అతణ్ని తెనాలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడని డాక్టర్లు వెల్లడించారు. ఫ్యాక్టరీ వాచ్‌మెన్ చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వారు పేర్కొన్నారు.

తమిళనాడులో ఏనుగుల దాడిలో బాపట్ల యువకుడి మృతి

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలోని ఉత్కై గ్రామంలో జరిగిన ఏనుగుల దాడిలో బాపట్ల పట్టణానికి చెందిన పేరలి బుజ్జి అనే యువకుడు మృతి చెందినట్లు తెలిసింది. డ్రైవర్‌గా పనిచేసే బుజ్జి కొంతకాలంగా తమిళనాడు ఉత్కైలో ఓ రైతు దగ్గర ఉంటున్నట్లు తెలిసింది. అక్కడ జరిగిన ఏనుగుదాడిలో అతను మృతి చెందినట్లు తెలుసుకొని దగ్గుమల్లివారిపాలెం గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. అక్కడకు బయలుదేరి వెళుతున్నట్లు సమాచారం. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

సుద్ధపల్లిలో ఇరు వర్గాల ఘర్షణ

● వినాయక నిమజ్జనం సందర్భంగా తలెత్తిన వివాదం

● పోలీసులతోపాటు పలువురికి గాయాలు

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం సుద్ధపల్లిలో వినాయక నిమజ్జనం సందర్భంగా రెండు సామాజిక వర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సుద్ధపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా రెండు సామాజిక వర్గాలు వారు వినాయక మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం రాత్రి ఈ రెండు సామాజిక వర్గాల వారు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే ప్రదర్శనలో తమను కించపరిచేలా పాటలు వేశారని రెండో వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఇది పెద్దదై ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. సమాచారం అందుకున్న తెనాలి డీఎస్పీ జనార్ధన్ రావు పోలీసులతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఇరు వర్గాలు వారు వినకుండా ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఓ వర్గం వారు క్యాట్‌బాల్‌తో గోలీలు విసరడంతో అవి తగిలి ఘర్షణను ఆపుతున్న పోలీసులకూ స్వల్ప గాయాలయ్యాయి. రిజర్వుడు పోలీస్ బలగాలు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకోవడంతో ఇరువర్గాలు నిరసనలు విరమించి వెళ్లిపోయాయి. పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేబ్రోలు పోలీసులు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

ప్లాస్టిక్ వ్యర్థాలతో పొంచి ఉన్న ప్రమాదం : కమిషనర్

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాలతో మూగజీవాలకు ప్రమాదం పొంచి ఉందని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. సూర్యలంక సముద్రతీరంలో వాడిపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ఆవు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిందన్నారు. కావున సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్ వాడకూడదన్నారు. వాడితే ఇలాంటి ఘటనలు జరుగుతాయని ఆహారం కోసం వచ్చిన ఆవులు, ఇతర జంతువులు కవర్‌లో ఉన్న ఆహారం తిని అనారోగ్యానికి గురవుతాయన్నారు.

యూరియాకు కొరతలేదు : ఏవో

కర్లపాలెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలో యూరియాకు ఎలాంటి కొరత లేదని ప్రతి రైతుకు యూరియా అందేవిధంగా చర్యలు చేపడుతున్నామని మండల వ్యవసాయాధికారి సుమంత్ తెలిపారు. కొంత మంది యూరియా దొరకదని అసత్య ప్రచారాలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని దీని కారణంగా రైతులు ఆందోళనకు గురై సంవత్సరానికి సరిపడా ఒక్కసారే కొనుక్కునేందుకు ఎగబడుతున్నారని ఎక్కువ మోతాదులో కొనుగోలు చేస్తున్నారని, ఈ కారణంగా యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారన్నారు. రైతులు అవసరమైన వరకు మాత్రమే యూరియాను తీసుకోవాలని అనవసరంగా కొనుగోలు చేసి నిల్వలు చేయవద్దని రైతులకు ఏవో విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న ఏవో సుమంత్‌కుమార్

పోలీసుల పర్యవేక్షణలో సరఫరా

కర్లపాలెం మండలంలోని తుమ్మలపల్లి గ్రామ సచివాలయానికి శనివారం యూరియా చేరుకుంది. రైతులకు యూరియాను పంపిణీ చేసేందుకు సిబ్బంది చర్యలు చేపట్టగా రైతులందరు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది యూరియాను సక్రమంగా పంపిణీ చేసేవిధంగా చర్యలు చేపట్టారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై కార్యదర్శులకు శిక్షణ

కొల్లూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ కార్యదర్శులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కె.నరసింహారావు ఆధ్వర్యంలో పంచాయతీ పురోభివృద్ధి సూచికపై నిర్వహించిన శిక్షణలో పంచాయతీలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. గ్రామ పంచాయతీల స్థాయి మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

పాఠశాలకు బెంచీలు వితరణ

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు బెంచీలు అందించారు. మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలకు పూర్వ విద్యార్థులు కొక్కిలిగడ్డ పున్నారావు, రవీంద్రబాబు రూ.20 వేలతో రెండు బెంచీలను కొనుగోలు చేసి అందించడంతో పాటు పల్నాడు జిల్లా మొలకలూరు గ్రామానికి చెందిన త్రివర్ణ సేవ సమితి వారి సహకారంతో మరో రెండు బెంచీలను కూడా అందించారు. పాఠశాలకు బెంచీలు అందించిన దాతలను ఎంఈవో లాజర్, వెల్లటూరు హెచ్ఎం అరుణకుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పాఠశాల చైర్మన్ పావని, కమిటీ సభ్యులు పాల్గొని దాతలను సత్కరించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కర్లపాలెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం ఉదయం నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ క్రమంలో విద్యుత్ ఏఈ బాషా ఆధ్వర్యంలో హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలో వైర్లు కట్ అవ్వటంతో విద్యుత్ సిబ్బంది వైర్లను కలిపి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సుమారు 5గంటలపాటు విద్యుత్ సరఫరా లేకపోవటంతో మండల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్‌ను పునరుద్ధరించటంతో ఊపిరి పీల్చుకున్నారు.



మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

న్యాయ అవగాహన సదస్సు

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 10వవార్డు ప్యాడిసన్ పేటలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె.శ్యాంబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన సదస్సుకు ప్యానల్ న్యాయవాదులు దగ్గుమల్లి కిరణ్‌కుమార్, భీమా లీలాకృష్ణ, కంచర్ల రవిబాబులు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు నేరమని వివరించారు. కార్యక్రమంలో వలంటీర్‌లు ఎన్‌శామ్యూల్ జాన్సన్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్యానల్ న్యాయవాది దగ్గుమల్లి కిరణ్‌కుమార్

స్త్రీశక్తి విజయోత్సవ సభను జయప్రదం చేయాలి

● ఎమ్మెల్యే ఆనందబాబు



నియోజకవర్గ స్థాయి డ్వాక్రా సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద మూడో తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. శనివారం రోశయ్య మీటింగ్ హాల్లో నియోజకవర్గ స్థాయి డ్వాక్రా సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హాజరైన ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పెన్షన్లు పెంపుదల, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు లాంటి పథకాల ద్వారా మహిళలకు నేరుగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఐదు మండలాలకు చెందిన ఏపీ ఎంలు, సీసీలు, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు.

సమష్టి కృషితో పురపాలక సంఘం అభివృద్ధి

● చైర్‌పర్సన్ కట్టా మంగ

రేపల్లె, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పురపాలక సంఘాన్ని ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం కావటంతో ప్రజలు ఎలాంటి అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసకుంటున్నారన్నారు. రహదారుల్లో వర్షపునీరు నిల్వకుండా చర్యలు చేపట్టామని, ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించేవిధంగా చూస్తున్నామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్లు, సీసీ రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం 33 అంశాల ఏజెండాను ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.సాంబశివరావు, వైస్ చైర్మన్ టీకేవీ గుప్తా, జీ.ప్రశాంత్‌కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కట్టామంగ పాల్గొన్న కౌన్సిలర్లు, అధికారులు

జమ్ములపాలెం హైస్కూల్లో క్రీడా దినోత్సవం



డీఈవో పురుషోత్తంను సన్మానిస్తున్న గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెరువుజమ్ములపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీఈవో ఎస్.పురుషోత్తం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జమ్ములపాలెం హైస్కూల్‌కు చెందిన 10మంది విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించటంపై ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థులను సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు డీఈవోను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణంరాజు, సంజయ్, కత్తి శ్రీనివాసరావు, బోయిన వీరచంద్ర తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అప్పికట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని యూవీ సుధారాణి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరి ఎస్‌కే కరీముల్లా మాట్లాడుతూ విద్యార్థులు ఆటలపై ఆసక్తి చూపించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌కమిటీ చైర్మన్ అనూష, క్రీడాకారులు ఎస్‌కే నజీర్, కె.సాంబశివరావు, కె.శంకర్, ఎస్‌కే ఇమామ్, ఉపాధ్యాయులు వేణుబాబు, మాధవి, సువర్ణ, ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



పూజలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

వేమూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : వేమూరులో కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక గణపతి ఉత్సవ పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఆగమ గోత్రనామాలతో విశేష పూజలు జరిపి దుశ్శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కైతేపల్లిలో లడ్డు రూ.2 లక్షలు

రేపల్లె, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కైతేపల్లి గ్రామంలో వినాయకచవితి 12వ వార్షిక మహోత్సవంలో శనివారం లడ్డు వేలం పాట లో అల్లపర్తి సృజన్ రూ2 లక్షలకు లడ్డు దక్కించుకున్నారు. ఈ లడ్డు పాట మూడు సంవత్సరాలుగా ఈయనే పాడుతున్నాడు. అధిక సంఖ్య లో లడ్డుపాట దక్కించుకున్న సృజన్‌ను పలువురు అభినందించారు.



వేలం పాటలో లడ్డుని దక్కించుకున్న అల్లపర్తి సృజన్

ప్యాపర్రులో రూ.లక్షా 61 వేలు

అమృతలూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్యాపర్రులో వినాయక చవితి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డూకు వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కావూరు అమ్మారావు లక్షా 61వేల రూపాయలకు దక్కించుకున్నారు.

వీరరాఘవపేటలో అన్నదానం

చెరుకుపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లిలోని వీరరాఘవపేటలో 20వ సంవత్సరం గణపతి నవరాత్రులు గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సుమారు 1500మంది ఈఅన్నదానప్రసాదాన్ని స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు. స్వామివారిని నిమజ్జన కార్యక్రమం సోమవారం జరుగుతుందని చెప్పారు.



వీరరాఘవపేటలో కొలువుదీరిన గణపతి

వినాయక విగ్రహపూజలో చిన్నారులు



వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న చిన్నారులు

కర్లపాలెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం సెంటర్లోని పాత యూనియన్ బ్యాంకు సందులో చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని శనివారం నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో చేతన్, మణికంఠ, మోహనమణికంఠ, చిన్నదీపక్, అమృత, కీర్తన, ఉదయ్ పాల్గొన్నారు.

సిద్ధి గణపతికి స్తోత్ర పాఠాల పారాయణం

వేమూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జంపని గ్రామంలో ఉన్న శ్రీసిద్ధి గణపతి ఆలయంలో గణపతి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్తోత్ర పారాయణం నిర్వహించారు. గ్రామం, లోక క్షేమాన్ని కాంక్షించి వార్షికంగా నిర్వహించే ఉత్సవాల్లో నాలుగో రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



సిద్ధి గణపతికి స్తోత్ర పాఠాలు పారాయణం చేస్తున్న అర్చకులు



ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పటాలకు క్షీరాభిషేకం చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

● చంద్రబాబు, లోకేశ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మెగా డీఎస్సీ విజయవంతంగా నిర్వహించినందుకు కూటమి ప్రభుత్వానికి కృజజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పటాలకు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు మొవ్వాశరత్‌చంద్ర ఆధ్వర్యంలో 'థ్యాంక్యూ కూటమి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రగా తయారు చేసిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగావకాశాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి పరిశా గోపి, పునీత్, తుమాటి రత్నపాల్, ఎ.కిషోర్, యెడ్లూరి విశాల్, జయపాల్, బండి వంశీకృష్ణ, మానం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సౌజన్య సేవలు అభినందనీయం

● సమగ్రశిక్ష ఎస్‌పీడీ శ్రీనివాసరావు

బాపట్ల, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి ఉపాధ్యాయిని యాతం సౌజన్య చేస్తున్న సేవలు అభినందనీయమని సమగ్రశిక్ష ఎస్‌పీడీ శ్రీనివాసరావు తెలిపారు. సమగ్రశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో విజయవాడ కార్యాలయంలో నిర్వహించిన వర్క్‌షాపులో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సులభరీతిలో వినూత్న పద్ధతులతో బోధించటం గొప్ప విషయమన్నారు. వెదుళ్ళపల్లి వృక్షనగర్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న యాతం సౌజన్య స్టేట్ రీసోర్స్‌పర్సన్‌గా అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆమె సేవలను గుర్తించి బహుమతితోపాటు, సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ నాగేశ్వరరావు, అధ్యాపకులు సతీష్‌రెడ్డి, పీఆర్‌వో కమిటీ సభ్యులు మధుసూదనరావు, దుర్గావరప్రసాద్, అస్మిత, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలు యాతం సౌజన్యకు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న సమగ్రశిక్ష ఎస్‌పీడీ శ్రీనివాసరావు

డ్రగ్స్ వినియోగిస్తే భవిష్యత్తు అంధకారమే

● అసోసియేట్ డీన్ సర్దార్‌బేగ్

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : డ్రగ్స్ వినియోగిస్తే భవిష్యత్తు అంధకారమౌతుందని బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ సర్దార్‌బేగ్ తెలిపారు. కళాశాలలో శనివారం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అసోసియేట్ డీన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలు కావద్దు అని విద్యార్థులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీసెల్ సీఐ అహ్మద్‌జానీ ఈగల్ టీమ్ ఏవిధంగా పని చేస్తుందో తెలిపారు. క్రైమ్‌బ్రాంచ్ డీఎస్పీ జగదీష్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు సానుకూలమైన ఆలోచనలు కలిగియుండాలన్నారు. దేశానికి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బ్లెస్సీసాగర్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ సర్దార్‌బేగ్

ఆటో, ద్విచక్రవాహనం ఢీ : వ్యక్తికి తీవ్రగాయాలు

కర్లపాలెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లమోతువారిపాలెంలో హనీ టీస్టాల్ సమీపంలో ద్విచక్రవాహనాన్ని ట్రక్కుఆటో శనివారం ఢీకొట్టింది. ద్విచక్రవాహనం నడిపే వ్యక్తికి ఈ సందర్భంగా తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తికి కాకుమానుకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగూడపాటి శ్రీనివాసరావు

నాయకులు సమన్వయంతో పని చేయాలి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి

రేపల్లె, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి) : గత ఎన్నికల్లో మంత్రి అనగానికి పట్టణంలో ప్రజలు అండగా నిలిచి 9 వేల మెజార్టీని తీసుకువచ్చారని, అదేవిధంగా పని చేసి త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పని చేసే విధంగా పట్టణ నాయకులు సిద్ధం కావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పట్టణంలోని 28 వార్డుల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న మనస్పర్థలు ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, పార్టీమరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళాలని సూచించారు. కూటమిప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సూచించారు. ప్రతినెల పట్టణ సమన్వయ కమిటి మీటింగ్ జరుగుతుందని ప్రజల సమస్యల పరిష్కారంకోసమే ఈ సమావేశం మంత్రి అనగాని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీవీ నాగేశ్వరరావు, మేకా రామకృష్ణ, పంతాని సాయికుమార్, దున్నా జయప్రద, పిన్నిబోయిన లక్ష్మీనరసింహ, యలవర్తి లక్ష్మి, నాగశ్రీ, తాడిపర్తి మల్లికార్జున్‌రావు, దేవగిరి రవి, డొక్కు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్రకు ఘన నివాళి

రేపల్లె, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : రాయలసీమ ప్రజలకు అండగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు పరిటాల రవీంద్ర అని పరిటాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు దండమూడి ధరణికుమార్ అన్నారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 67వ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని నల్లూరుపాలెంలో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలకు అండగా నిలబడి, టీడీపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తవరపు తేజ్‌కుమార్, పాపారావు, సురేష్, నాగేంద్ర, పవన్, కోగంటి రవితేజ, పృథ్వీ పాల్గొన్నారు.



పరిటాల రవీంద్ర విగ్రహానికి నివాళులర్పిస్తున్న పరిటాల యువసేన, టీడీపీ నాయకులు

పడవల రాకపోకలకు అనుమతివ్వాలి

● తహసీల్దార్‌ను కోరిన మత్స్యకారులు

కొల్లూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పడవల మీదే ఆధారపడి బతుకుతున్నామని, కృష్ణానదిలో పడవల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని మత్స్యకారులు, తమ పొలాలకు వెళ్లేందుకు పడవలే శరణ్యమని రైతులు తహసీల్దార్ వెంకటేశ్వర్లును వేడుకున్నారు. శనివారం గాజుల్లంక గ్రామానికి చెందిన మత్స్యకారులు, రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌ను కలుసుకుని తమ గోడు వెళ్లబోసుకున్నారు. కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళం పరిధిలో ఉన్న తమ పంట పొలాలకు వెళ్లేందుకు వర్షా కాలంలో పడవలే శరణ్యమని రోజు పొలాలు చూసుకునేందుకు పడవల ద్వారానే రాకపోకలు చేస్తామని రైతులు తహసీల్దార్ దృష్టికి తీసుకు వచ్చారు. రైతులను పడవల ద్వారా అటు, ఇటు చేరవేస్తూ వారు ఇచ్చిన దానితోనే తమ జీవనం సాగిస్తున్నామని ఆయనను వేడుకున్నారు. స్పందించిన తహసీల్దార్ నదిలో వరద ఉధృతి ఎక్కువగా ఉందని, ఉధృతి తగ్గే వరకు పడవల రాకపోకలు చేయరాదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సూచనలు మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. దీంతో మత్స్యకారులు, రైతులు అక్కడ నుంచి వెనుదిరిగారు.

తాతయ్యకు ఎమ్మెల్యే పరామర్శ

చుండూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పెదగాదెలవర్రుకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అక్కయ్య గారి తాతయ్య (93)ను శనివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పరామర్శించారు. ఎన్నో కార్మిక, రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించడంతో పాటు తెనాలి ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి వారు కృషి చేశారు. తాతయ్య అనారోగ్యంతో ఉన్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయమై పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గుదేటి ఎల్లారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



తాతయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : టీటీడీ హిందుధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. ధరివాద కొత్తపాలెంలోని రామాలయం నందు నాలుగురోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా వరలక్ష్మీవ్రతాలు జరిగాయి. సుహాసినీలు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్రతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా టీటీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇ.అమ్మడు కీర్తిదాసు జంజనం హేమశంకరరావు, నంగు కొండలురెడ్డి పాల్గొన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్ల పంపిణీ

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండుభొట్లపాలెం ఎస్టీ కాలనీ వాసులకు శనివారం చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. యోగా గ్రాండ్ బాపట్ల కేంద్రం నిర్వాహకులు చంద్రపాటి రామనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 100 మందికి పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జె.విశ్వనాథ్, జగదీష్, బాలాజి, శ్రీను, కంకణాల రాంబాబు, చెంచయ్య, రవిశంకర్ పాల్గొన్నారు.

ఇక్కడ మట్టి తవ్వి అక్కడకు తరలింపు

● జలదిగ్బంధంలో రాజీవ్‌గాంధీ కాలనీవాసులు

బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మూడో వార్డు రాజీవ్‌గాంధీకాలనీలో 42ఎస్టీ కుటుంబాలు దుర్వాసన మధ్య జీవనం సాగిస్తున్నారు. వర్షం వస్తే ఈ గృహాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. 10రోజులుగా మున్సిపల్ అధికారులు ఇంజన్లు, మోటర్లు పెట్టి నీటిని తోడుతున్నప్పటికి ఇంకా ఈ కాలనీలో మురుగునీరు నిలిచే ఉంది. అయితే అధికారులు ఆ సంగతి మరిచి కాలనీలోని జమ్ములపాలెం ప్రధాన రహదారి పక్కనే రోడ్డుకు, డ్రైనేజికి మధ్య ఉన్న మెరకమట్టిని జేసీబీతో తవ్వి ట్రాక్టర్లతో అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక్కడ మట్టి తవ్వి ఎస్టీ కుటుంబాలు నివాసాల మధ్య మెరకపోస్తే కొంత ఉపయోగం ఉంటుంది. అధికారులు ఆ విధంగా చేయకుండా పేదలు నివాసం ఉండే చోట మట్టి కూడా తవ్వి ధనికులు నివాసం ఉండే ప్రాంతానికి తరలించడంపై స్థానికులు పెద్దఎత్తున విమర్శలు చేస్తున్నారు. సూర్యలంక రోడ్డులో కూడా డ్రైనేజికి, రోడ్డుకు మధ్య ఉన్న మెరక మట్టిని పెద్దఎత్తున తవ్వి తరలించారు. ఈమట్టిని అధికారులు విక్రయించారనే విమర్శలు కూడా ఉన్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఎస్టీ కుటుంబాలు నివసించే ప్రాంతాన్ని మెరక చేసి ముంపు సమస్య నుంచి కొంత వరకు వారిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



జమ్ములపాలెం రోడ్డులో జంతువధశాల పక్కనే రోడ్డు-డ్రైనేజికి మధ్య ఉన్న మెరకమట్టిని జేసీబీతో తవ్వి తరలిస్తున్న చిత్రం

గ్రంథాలయంలో జరుగుతున్న రీడింగ్‌రూమ్ పనులు





మహోన్నతంగా మోడల్ లైబ్రరీ

రూ 1.30 కోట్ల వ్యయంతో మౌలికవసతుల కల్పన

యువత శిక్షణ కోసం స్టడీసర్కిల్, డిజిటల్ లైబ్రరీ

మంగళగిరి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు...ఆధునిక దేవాలయాలని నానుడి...ఆ సంగతేమో కానీ...తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో యువత పోటీ పరీక్షలలో రాణించి మెరుగైన... స్థిరమైన జీవనోపాధిని పొందాలన్నది మంత్రి నారా లోకేశ్ అభిమతం. అందుకే మంగళగిరిలో వున్న శాఖా గ్రంథాలయాన్ని పోటీ పరీక్షలకు పనికొచ్చే గొప్ప విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ లక్ష్యసాధన కోసం దీనిని రూ1.30 కోట్ల వ్యయంతో ఆదర్శ గ్రంథాలయంగా అభివృద్ధి చేయిస్తున్నారు. అవసరమైతే మరిన్ని నిధులను వెచ్చించి అయినా విద్యార్థులు, యువతకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వనరులను సైతం గ్రంథాలయంలో అందుబాటులోకి తెచ్చేందుకు లోకేశ్ సిద్ధంగా వున్నారు. స్థానిక శాసనసభ్యునిగా తనవంతు సహకారాన్ని, చేయూతను వారికి అందించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే మోడల్ లైబ్రరీ స్థాపనకు శ్రీకారం చుట్టారు. నగరంలోని పానకాలస్వామి మెట్ల మార్గం వెంబడి శివాలయానికి ఉత్తరంగా సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో శాఖా గ్రంథాలయం వుంది. దీనిని 1993లో అప్పటి శాసనసభ్యుడు, స్వర్గీయ గోలి వీరాంజనేయులు కృషితో నిర్మించగా, నాటి ఉన్నత విద్యాశాఖ మంత్రి పాటి రాజం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ గ్రంథాలయం బాగోగులపై ఎవరూ సరిగ్గా దృష్టి పెట్టలేదు. దీంతో గ్రంథాలయంలో సమస్యలు పేరుకుపోయాయి.

రాష్ట్ర విభజనానంతరం 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం 2017-19 పీరియడ్‌లో దీనిని జీ+1 భవన సముదాయంగా అభివృద్ధి చేసి రాష్ట్రగ్రంథాలయ శాఖను ఏర్పాటు చేసింది. అయితే 2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి విజయం సాధించిన నారా లోకేశ్ మంగళగిరిలో ఓ మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించి రూ 1.30 కోట్ల వ్యయంతో ప్రస్తుత శాఖా గ్రంథాలయాన్ని అన్నీ రకాల మౌలిక సదుపాయాలతో ఆధునీకరిస్తున్నారు. గ్రౌండ్‌లో వున్న భవన సముదాయాన్ని విద్యార్థులు, స్థానికులకు ఉపకరించేవిధంగా వివిధరకాల పుస్తకాలతో కూడిన సాధారణ గ్రంథాలయంగా అభివృద్ధి చేయిస్తున్నారు. పై అంతస్తులో స్టడీసర్కిల్, డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెస్తున్నారు. అంటే పై అంతస్తు అంతా పోటీ పరీక్షలకు హజరయ్యే యువతకు అవసరమయ్యే అన్నీ రకాల పుస్తకాలతో కూడిన డిజిటల్ లైబ్రరీ వుంటుంది. దీంతోపాటు ఆన్‌లైన శిక్షణ తరగతులకు హజరయ్యేలా తగిన సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇందుకోసం 25వరకు కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మొత్తం లైబ్రరీలో అన్నీ గదులకు ఏసీ సౌకర్యాన్ని అందించే విధంగా సన్నాహాలను చేస్తున్నారు. వచ్చే సెప్టెంబరు మాసంలో ఈ మోడల్ లైబ్రరీని ప్రారంభించాలన్న లక్ష్యంతో పనులను వేగంగా సాగుతున్నాయి.



ఆధునీకరిస్తున్న మంగళగిరి శాఖా గ్రంథాలయం

స్త్రీ శక్తికి సన్నాహాలు

రేపు పిడుగురాళ్లలో ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో..

- హాజరుకానున్న 30 వేల మంది మహిళలు
- ముఖ్యఅతిథులుగా హోంమంత్రి అనిత



పిడుగురాళ్ల జానపాడు రోడ్డులో స్త్రీ శక్తి మహాసభ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

పిడుగురాళ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మహిళల కోసం కూటమి ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం విజయోత్సవ సభను నిర్వహించేందుకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సన్నద్ధమయ్యారు. సోమవారం పిడుగురాళ్ల జానపాడు రోడ్డులో 30 వేల మందికి పైగా మహిళలతో ఈ కార్యక్రమం జరగనుంది.

సెప్టెంబరు 1వ తేదీనే ఎందుకంటే..

విభజన సమయంలో రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ఆత్మగౌరవ పర్యటనను యరపతినేని భరోసాతో గురజాల నియోజకవర్గం పొందుగల నుంచి ప్రారంభించారు. అప్పుడు ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో సుమారు లక్ష మందికి పైగా పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఆనాటి ఉత్సాహంతో చంద్రబాబు రాష్ట్రం అంతటా ఆత్మగౌరవ యాత్ర కొనసాగించడంతో 2014లో మరలా రాష్ట్రంలో టీడీపీ జెండా రెపరెపలాడింది. అందుకే సెప్టెంబరు 1ని అటు చంద్రబాబు, ఇటు ఎమ్మెల్యే యరపతినేని ప్రత్యేకమైన రోజుగా భావిస్తారు. గత అసెంబ్లీ సమావేశాలలోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆనాడు యరపతినేని చూపిన చొరవతోనే తాను ఆత్మగౌరవయాత్ర కొనసాగించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సెప్టెంబరు 1 తనకు ఎంతో ప్రత్యేకమైన రోజు కావడంతోనే అదే రోజున యరపతినేని స్త్రీ శక్తి విజయోత్సవ సభను చేయతలపెట్టారు. గత ఎన్నికలకు ముందు టీడీపీ యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో సుమారు 70 వేల మందికి పైగా పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే యరపతినేని పెద్ద బహిరంగసభను నిర్వహించారు. ఆనాడు యువగళం సభ విజయవంతం అయిన ప్రాంతంలోనే ఇప్పుడు స్త్రీ శక్తి సభ జరగనుంది.

సభకు ముఖ్య అతిథిగా హోంమంత్రి

పిడుగురాళ్లలో సోమవారం జరుగనున్న స్త్రీశక్తి విజయోత్సవ సభకు ఎమ్మెల్యే యరపతినేని వినూత్నంగా ఆలోచన చేశారు. సభా వేదికపై ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, గుంటూరు-2 ఎమ్మెల్యే గల్లా మాధవితో పాటు పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ పదవు లున్న మహిళలకు స్థానం కల్పించనున్నారు. సభకు నియోజక వర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళామణులే అత్యధికంగా రావాలని ఎమ్మెల్యే యరపతినేని పిలుపునివ్వ డంతో మహిళలు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

పేదలకు.. తోడ్పాటు

(5వ పేజీ తరువాయి)

పెట్టుకుని రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నారు. రాజధాని అమరావతిలో మార్చి, 2015లో నిర్వహించిన సోషియో ఎకనమిక్ సర్వే అనంతరం 2018 నాటికి అప్‌డేట్ చేసిన ప్రకారం 21,530 మంది భూమిలేని పేదలు ఉన్నారు. అనూహ్యంగా ఫిబ్రవరి 1, 2025 నాటికి భూ మిలేని పేదలు 17,164గా తేలారు. వీరిలో 857 భూమిలేని కుటుంబాలు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలు కూడా భూమిలేని పేదలకు ఉపాధి అవకాశాలను కల్పించాయి. పదేళ్లపాటు నెలకు రూ.2,500 చొప్పున పెన్షన్ అందిస్తోంది. ఆ తర్వాత రూ.5 వేలకు పెంచింది. 2015-16లో రూ.58.41 కోట్ల పెన్షన్లు ఇవ్వగా, 2024-25 నాటికి రూ.94.51 కోట్ల మేర పెన్షన్లు ఇచ్చారు. ఈ పదేళ్లలో రూ.631.51 కోట్లను పెన్షన్‌గా ఇచ్చారు. ఇల్లులేని వారి కోసం గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టింది. టిడ్కో ఇళ్ల నిర్మాణంలో భాగంగా రాజధాని అమరావతిలోని అనంతవరం, దొండపాడు, తుళ్లూరు, ఐనవోలు, మందడం, నిడమర్రు, నవులూరు, పెనుమాక గ్రామాల్లో 44.5 ఎకరాల విస్తీర్ణంలో 5,024 ఫ్లాట్లతో కూడిన గృహ నిర్మాణాన్ని తలపెట్టింది. ఏడాది మొత్తం ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి వీలుగా రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందిస్తున్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేస్తోంది. ఉచిత విద్య, వైద్యం వంటి సదుపాయాలను కూడా కల్పిస్తోంది.

డీఎస్సీలో.. సర్టిఫికేట్లు

(5వ పేజీ తరువాయి)

గుంటూరు జీజీహెచ్ వైద్యుల పరిశీలనలో వెలుగుచూసింది. కొంతమంది అభ్యర్థులు 70 శాతానికిపైగా వినికిడి సమస్య ఉన్నట్లు సర్టిఫికెట్లు తెచ్చుకున్నారు. వారికి అసలు వినికిడి సమస్య లేదని వైద్యులు ధృవీకరించారు దీంతో వైకల్యం కోటాలో టీచర్ పోస్టుకు ఎంపికైన సదరు అభ్యర్థుల సర్టిఫికెట్లను పూర్తిస్థాయిలో విచారించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. మరికొందరు కంటి సమస్యలు ఉన్నట్లు చూపి ఉద్యోగాలు పొందేందుకు ప్రయత్నించగా ప్రభుత్వ ఆస్పత్రిలో సామర్థ్య పరీక్షల్లో బోగస్ అని తేలింది. ఈ బోగస్ సర్టిఫికెట్ల విషయాలను రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లా అధికారులు సమాచారం ఇచ్చారు.

పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాల మంజూరులో

బ్యాంకుల వెనకడుగు

- 3,802 మంది పొదుపు సంఘాల మహిళల అర్జీలు
- కేవలం 19 మందికే శాంక్షన్

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. లబ్ధిదారులు పొదుపు సంఘాల్లో ఉన్నప్పటికీ బ్యాంకర్లు రుణం మంజూరు చేయకుండా నాన్చుతున్నాయి. ఈ కారణంగా వేల ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. దీనిపై జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు బ్యాంకర్ల సమావేశంలో తరచుగా ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఆశించిన మేర ఫలితం కనిపించడం లేదు. మూడు రోజుల క్రితం పొదుపు సంఘాల సభ్యులు ఎంతమంది రుణాలు కోరుకొంటున్నారు, వాళ్లలో ఎంతమందికి రుణం ఇచ్చారు, ఇంకా ఎంతమంది అర్జీలు పెండింగ్‌లో ఉంచారనే వివరాలను బ్యాంకర్ల ద్వారా సేకరించగా కనీసం ఒక శాతం మందికి కూడా రుణాలు ఇవ్వలేదని తేలింది. ఎస్‌హెచ్‌జీలలోని 3,802 మంది సభ్యులు తమకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొనేందుకు రుణ సదుపాయం కావాలని బ్యాంకులకు అర్జీలు సమర్పించారు. అయితే వీళ్లలో కేవలం 19 మందికే ఇప్పటివరకు రుణాలు శాంక్షన్ అయ్యాయి. ఇంకా 3,783 మందికి రూ. 22.30 కోట్లు రుణం ఇవ్వాల్సి ఉంది. దీనిపై బ్యాంకర్లు స్పందించకపోతుండటంతో ఆయా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై బ్యాంకర్ల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. జిల్లాలో 73,962 మందికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరుకాగా, ఇప్పటివరకు కేవలం 18,776 మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 55,186 పెండింగ్‌లో ఉన్నాయి. సెప్టెంబరు 15వ తేదీ నాటికి 11,049 ఇళ్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటివరకు 6,919 పూర్తి చేసి 63 శాతం పురోగతిని సాధించారు. తాడికొండ, తెనాలి, పొన్నూరులో పురోగతి చాలా తక్కువగా ఉంది. గుంటూరు తూర్పులో కేటాయించిన లక్ష్యం కంటే అదనంగానే ఇళ్ల నిర్మాణం జరిగాయి. కాగా, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు స్వయం సహాయక బృందాలలోని సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. అయితే ఈ విషయంలో జిల్లాలోని బ్యాంకులు ఏమాత్రం సహకరించడం లేదు.

2.2 కిలోల గంజాయి స్వాధీనం

మైనర్ సహా ఆరుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్, నగరం పాలెం సీఐ నజీర్ బేగ్ వెనుక పట్టుబడిన నిందితులు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కేవీపీ కాలనీ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న తండ్రీకొడుకులతో పాటు.. కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ మైనర్ సహ నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన మందా ఆదాం, అతని కొడుకు దావీదు, రామిరెడ్డి నగర్‌కి చెందిన షేక్ ఇర్ఫాన్, శ్రీరామ్ నగర్‌కి చెందిన కటారి రాజశేఖర్, కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన వెలివల ఇమ్మానియేల్, మరో మైనర్‌ను నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వెస్ట్ డీఎస్పీ అరవింద్ వివరాలు వెల్లడించారు. తండ్రీ కొడుకులు ఆదాం, దావీదు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయించడం వృత్తిగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటికే వీరిపై అనేక కేసులు ఉన్నాయని తెలిపారు. కేవీపీ కాలనీలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్‌కు సమాచారం అందడంతో.. నగరంపాలెం సీఐ నజీర్ బేగ్, ఎస్ఐ రాంబాబు, సిబ్బందితో కలిసి జడ్పీ క్వార్టర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్న ఆదాం, దావీదులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన మైనర్ సహా నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన సీఐ నజీర్ బేగ్, ఎస్ఐ రాంబాబు, సిబ్బందిని డీఎస్పీ అరవింద్ అభినందించారు. రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఇష్టంగా చదివితే

అద్భుత ఫలితాలు

ఎన్ఈసీ ఓరియంటేషన్ డేలో ప్రముఖ నవలా రచయిత యండమూరి



ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌ను సన్మానిస్తున్న కాలేజీ యాజమాన్యం

నరసరావుపేట కల్చరల్, ఆగస్టు,30(ఆంధ్రజ్యోతి) విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ప్రముఖ నవలా రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. శనివారం నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓరియంటేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకొని, ఏకాగ్రత పెంచుకుంటే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని చెప్పారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా సవాలుగా స్వీకరించి పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని యండమూరి విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలోని అన్ని సౌకర్యాలను వినియోగించుకొని, ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలను సంపాదించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాల వైస్‌చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి ప్లేస్‌మెంట్స్‌లోనూ అత్యాధునిక వసతులలోనూ తమ కళాశాల దేశంలోనే ఉన్నత స్థానంలో ఉందని చెప్పారు. కళాశాల సెక్రటరి రమేశ్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఓరియంటేషన్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



విద్యార్థుల నృత్య ప్రదర్శన



యడ్లపల్లి సాంబశివరావు



ఆరుద్ర భూలక్ష్మి



జీ నాగేశ్వరరావు

జిల్లా నేతలకు పదవులు

ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్, స్వచ్ఛ ఆంధ్ర, ఫారెస్ట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లుగా యడ్లపల్లి, భూలక్ష్మి, నాగేశ్వరరావు

మంగళగిరి సిటీ, తాడికొండ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన నాలుగు కార్పొరేషన్ల డైరెక్టర్లలో జిల్లా నేతలకు పదవులు లభించాయి. ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్‌గా తాడికొండ నియోజకవర్గం మోతడక గ్రామానికి చెందిన యడ్లపల్లి సాంబశివరావు నియమితులు కాగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టరుగా మంగళగిరికి చెందిన ఆరుద్ర భూలక్ష్మి, ఏపీ ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టరుగా తాడేపల్లికి చెందిన జీ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ ముగ్గురు నేతల నియామకాలకు సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన యడ్లపల్లి సాంబశివరావు మాట్లాడుతూ , పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు డైరెక్టర్ పదవి రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

జిల్లా క్రికెట్ అసోసియేషన్..

అధ్యక్ష, కార్యదర్శుల అరెస్టు, బెయిల్

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లో నిధుల దుర్వినియోగం కేసులో అధ్యక్ష, కార్యదర్శులు రమణమూర్తి, రమేష్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. శనివారం నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2022 నుంచి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా పట్టాభిపురానికి చెందిన మాధవపెద్ది సత్యపూర్ణ వెంకట రమణమూర్తి, బ్రాడీపేటకు చెందిన దాసరి రమేష్ కుమార్ కొనసాగుతున్నారు. ఈ కమిటీ కాలపరిమితి ఈ ఏడాది జులైతో ముగియగా.. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వీరే అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, కార్యదర్శులు ట్రెజరర్‌తో సంబంధం లేకుండానే గతేడాది జూలైలో రూ.18 లక్షలు నిధులు డ్రా చేసుకొని.. తప్పుడు బిల్లులు చూపి ఆ మొత్తం కాజేశారని ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు ఇటీవల అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఖాళీగా అంగన్వాడీ కేంద్రాలు

- నలుగురైదుగురు పిల్లలు కూడా లేని వైనం

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలు పిల్లలు లేక బోసిపోతున్నాయి. ఇప్పటికే ఎక్కువ కేంద్రాలలో ఇద్దరు, ముగ్గురు పిల్లలనే చూపుతూ కేంద్రాలను కొనసాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణా లోపమో.. మరే ఇతర కారణాలో తెలియదు కాని కొన్ని కేంద్రాలలో అసలు పిల్లలే కనిపించని పరిస్థితి నెలకొంది. శనివారం ప్రత్తిపాడు మండలంలోని పలు కేంద్రాలలో అసలు పిల్లలు లేకుండా ఖాళీగా కనిపించాయి. కోయవారిపాలెంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు లేకపోవడంతో టీచర్ ఒక్కరే ఖాళీగా కూర్చున్నారు. ఇదే పరిస్థితి నిమ్మగడ్డవారిపాలెంలో కూడా కనిపించింది. ఇక తిక్కిరెడ్డిపాలెంలోని ఓసీ ఏరియాలో ఉన్న సెంటర్‌లో ఇద్దరు చిన్నారులు ఉండగా.. అక్కడ వర్కర్ మాత్రమే కేంద్రంలో ఉన్నారు. అలాగే బొర్రావారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌తో పాటు ఒక చిన్నారి మాత్రం ఉంది. ఇలా మండలంలో దాదాపు ఎక్కువ అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి రోజూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.



పిల్లలు లేకుండా ఖాళీగా ఉన్న నిమ్మగడ్డవారిపాలెం అంగన్వాడీ కేంద్రం


గిరిజనులకు దుప్పట్లు అందజేస్తున్న న్యాయాధికారులు

తల్లిదండ్రులు పిల్లలను చదివించాలి

● అవగాహన సదస్సులో జిల్లా న్యాయాధికారి భారతి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, వారు విద్యావంతులై ఉపాధి చేసుకుని ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలని జిల్లా న్యాయాధికారి భారతి అన్నారు. మండలంలోని కేఎస్‌పల్లె గ్రామంలోని భీమలింగేశ్వరస్వామి ఆవరణలో గిరిజనులు, ఆదివాసులకు వివిధ అంశాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోపాల్గొన్న న్యాయాధికారి భారతి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో ఆడపిల్లల బాధ్యతలనుంచి తప్పించుకోవడానికి తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిర్బంద విద్య ద్వారా విద్యావంతులను చేయాలని, వారికి ఇష్టమైన రంగాలలో వారిని ఎదగనివ్వాలన్నారు. వివాహ చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా న్యాయాధికారి ఎ.పార్వతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. గిరిజన హక్కుల రక్షణ - అమలు, ఆదివాసుల హక్కులు, అమలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ సివిల్ న్యాయాధికారి షేక్ ఇబ్రహీం షరీఫ్, జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎ.ఓంకార్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించాలని అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్ మాట్లాడుతూ 1వ తరగతి నుంచి పీజీ వరకు విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జీవనజ్యోతి పథకం ద్వారా సహాయం చేస్తామని, డప్పు, చర్మ కళాకారులకు 45 ఏళ్లు పైబడిన వారికి పింఛన్‌లు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ నివారణకు కృషి చేద్దాం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర

అద్దంకిటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): చేతులు కలపండి, అవగాహన పెంచుకోండి, కలిగి ఉండండి అంటూ హెచ్‌ఐవీ నివారణ కోసం మన వంతు కృషి చేద్దాం అని, సమాజంలోని ప్రతిఒక్కరూ ఈ ప్రతిజ్ఞతో ముందుకు సాగుదాం అని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. శనివారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన, 60 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోస్టర్‌ను కమిషనర్ రవీంద్ర తన కార్యాలయంలో ఆవిష్కరించారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధి ఏవిధంగా సక్రమిస్తుందని, రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అ వగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బలరామ్‌రెడ్డి, ఔట్రీచ్ వర్కర్ దుర్గ భవాని, టి.లక్ష్మి, తేజస్విని పాల్గొన్నారు.

టిప్పర్‌ను ఢీకొని కారు బోల్తా

● కారులో ప్రయాణిస్తున్న ఇరువురికి గాయాలు


రోడ్డుపై అడ్డంగా బోల్తా కొట్టిన కారు

ఒంగోలు క్రైం, ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): టిప్పర్‌ను వెనుక నుంచి కారు ఢీకొట్టి వెనువెంటనే బోల్తా పడింది. ఈ సంఘటన ఒంగోలులోని పాలకేంద్రం సమీపంలో కర్నూల్ రోడ్డుపై జరిగింది. ఒంగోలు నుంచి చీమకుర్తి వెళుతున్న టిప్పర్‌ను వెనుక వైపు నుంచి వేగంగా వెళ్ళి కారు ఢీ కొట్టింది. దీంతో టిప్పర్ వెనుక భాగంలో తగలడంతో కారు బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న డోకల గోరు నాయుడు, అశ్వని భరద్వాజ్‌లకు స్వల్పగాయాలు కాగా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌కు ఆటకం లేకుండా కారును రోడ్డు మీద నుంచి పోలీసులు పక్కకు తొలగించారు.

ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగుల ఇబ్బందులను తొలగించాలి


ఆర్‌ఎం సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలేషా

ఒంగోలు కార్పొరేషన్ ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర దివ్యాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా కోరారు. శనివారం ఒంగోలులో ఆ ర్టీసీ రీజనల్ మేనేజర్ సత్యనారాయణను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో సాధారణ ప్రయాణికులు కూర్చుంటున్నారని, దీంతో దివ్యాంగులు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు. దివ్యాంగులు తమ సీట్లు తమకే ఇప్పించాలని బస్సులోని కండక్టర్లకు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. కొన్ని బస్సుల్లో దివ్యాంగులకు కేటాయించిన సీట్లపై బోర్డులు లేవన్నారు. దీనిపై స్పందించిన ఆర్‌ఎం, ఆయా అంశాలపై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఆర్‌అండ్‌డీ సెల్ ప్రారంభం

సంతనూతలపాడు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఎండ్లూరు డొంకవద్ద నున్న ఆర్‌జీయూకేటీ ఒంగోలు క్యాంపస్‌లో శనివారం ఆర్ అండ్ డీ(హైయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్‌సెల్, రీసెర్చ్ అండ్ డెవలెప్‌మెంట్)ను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ సాంద్రా ప్రారంభించారు. పరిశోధనాత్మక కార్యకలాపాలు నిర్వహించే ఆవిష్కరణలకు వేదిక అవుతుందని తెలిపారు. ఈ సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

పేదలకు.. తోడ్పాటు

(5వ పేజీ తరువాయి)

పెట్టుకుని రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నారు. రాజధాని అమరావతిలో మార్చి, 2015లో నిర్వహించిన సోషియో ఎకనమిక్ సర్వే అనంతరం 2018 నాటికి అప్‌డేట్ చేసిన ప్రకారం 21,530 మంది భూమిలేని పేదలు ఉన్నారు. అనూహ్యంగా ఫిబ్రవరి 1, 2025 నాటికి భూమిలేని పేదలు 17,164గా తేలారు. వీరిలో 857 భూమిలేని కుటుంబాలు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలు కూడా భూమిలేని పేదలకు ఉపాధి అవకాశాలను కల్పించాయి. పదేళ్లపాటు నెలకు రూ.2,500 చొప్పున పెన్షన్ అందిస్తోంది. ఆ తర్వాత రూ.5 వేలకు పెంచింది. 2015-16లో రూ.58.41 కోట్ల పెన్షన్లు ఇవ్వగా, 2024-25 నాటికి రూ.94.51 కోట్ల మేర పెన్షన్లు ఇచ్చారు. ఈ పదేళ్లలో రూ.631.51 కోట్లను పెన్షన్‌గా ఇచ్చారు. ఇల్లులేని వారి కోసం గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టింది. టిడ్కో ఇళ్ల నిర్మాణంలో భాగంగా రాజధాని అమరావతిలోని అనంతవరం, దొండపాడు, తుళ్లూరు, ఐనవోలు, మందడం, నిడమర్రు, నవులూరు, పెనుమాక గ్రామాల్లో 44.5 ఎకరాల విస్తీర్ణంలో 5,024 ప్లాట్లతో కూడిన గృహ నిర్మాణాన్ని తలపెట్టింది. ఏడాది మొత్తం ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి వీలుగా రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందిస్తున్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేస్తోంది. ఉచిత విద్య, వైద్యం వంటి సదుపాయాలను కూడా కల్పిస్తోంది.

ఐదు నిమిషాల తర్వాత అయితే..


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మైన్స్ డీడీ రాజశేఖర్

పెను ప్రమాదానికి ఆస్కారం
మిడ్‌వెస్ట్ క్వారీలో
కార్మికులకు తప్పిన ప్రాణముప్పు
సంఘటనా స్థలంలో ప్రాథమిక
విచారణ చేపట్టిన మైన్స్ డీడీ
కన్నెత్తి చూడని సేఫ్టీ అధికారులు
క్వారీల్లో ప్రమాదాల నివారణ
చర్యలపై ఎస్పీ దృష్టి

చీమకుర్తి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఐదు నిమిషాల వ్యవధి..పదుల సంఖ్యలో వలస కార్మికుల ప్రాణాలను నిలబెట్టింది. మిడ్‌వెస్ట్ గెలాక్సీ గ్రానైట్ క్వారీలో శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో అదృష్టవశాత్తు కార్మికులు ప్రాణాపాయంనుంచి బయటపడ్డారు.ప్రమాదం సరిగ్గా భోజనవిరామం ముగింపునకు ఐదునిమిషాలు ముందు జరిగింది. ఇదే ప్రమాదం మరో ఐదునిమిషాల తర్వాత జరిగి ఉంటే భోజనవిరామం ముగింపు తర్వాత క్వారీ పిట్‌లోకి పనుల నిమిత్తం కార్మికులు చేరుకొని ఉండేవారు. ఇదే జరిగితే జారిపడిన రాళ్లకింద కార్మికుల బతుకులు బండబారి ఉండేవి. శనివారం ప్రమాద సంఘటనను పరిశీలించటానికి క్వారీకి వచ్చిన మైన్స్ డీడీ రాజశేఖర్‌కి క్వారీ ప్రతినిధులు తెలియజేస్తుంటే అది విన్న అధికారులు అప్రయత్నంగా థ్యాంక్స్ గాడ్ అని ఒకేసారి అనటం సంఘటన తీవ్రతను తెలియజేస్తుంది. ఐదు నిమిషాల తర్వాత ఇదే ఘటన జరిగిఉంటే ఎంతటి ఘోర ప్రమాదం జరిగిఉండేదో తెలియజేస్తుంది.


ప్రమాదం జరిగిన స్థలంలో ప్రస్తుత స్థితి

క్వారీ పైనుంచిన రాళ్లు జారిపడి...

ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని మైన్స్ డీడీ రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. సంఘటనపై ప్రాథమిక విచారణ జరిపారు. క్వారీ నుంచి వెలికి తీసిన రాళ్లు పిట్‌నుంచి పైకి తీసుకెళ్లిన తర్వాత వాటిని ఒడ్డుపై ఉంచారు. అలా ఉంచిన రాళ్లు పిట్‌లోకి జారిపడి ప్రమాదం జరిగిందనే విషయాన్ని మైన్స్ అధికారులు తమ ప్రాథమిక విచారణలో తేల్చారు. ప్రమాద రహితంగా క్వారీయింగ్ కార్యకలాపాలు నిర్వహించాల్సిన బాధ్యతాయుతమైన మైన్స్ మేనేజర్లు, వారిని పర్యవేక్షించాల్సిన మైన్స్‌సేఫ్టీ యంత్రాంగం నిర్లక్ష్యవైఖరి సంఘటన జరగటానికి ప్రధాన కారణంగా కనబడుతోంది. క్వారీల్లో ప్రమాదాలు నివారించటమే ప్రధాన బాధ్యత కల్గిన మైన్స్ మేనేజర్లకు క్వారీ యాజమాన్యం బంధనాలు వేసి పూర్తిస్థాయిలో వారి బాధ్యతలను వినియోగించే వీలులేకుండా చేస్తుండటం గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాల పరంపరకు కారణభూతమవుతోంది.వాటిని అనునిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సరిదిద్దాల్సిన మైన్స్ సేఫ్టీ అధికారులు భద్రతావారోత్సవాల సమయంలో తప్ప కనపడకపోవటంతో యజమానులు ఇష్టారీతిన నిబంధనలను తుంగలో తొక్కుతూ ఆదాయమే పరమావధిగా క్వారీయింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.దీనివలన క్వారీ కార్మికుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారాయి.శుక్రవారం రాత్రి ఇంత ప్రమాదం జరిగినా హైదరాబాదులో ఉన్న మైన్స్‌సేఫ్టీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవటం వారితీరుకు అద్దం పడుతోంది. నెల్లూరులో ఉన్న మైన్స్‌సేఫ్టీ కార్యాలయాన్ని ఏపీలో కాకుండా తెలంగాణలో ఉన్న హైదరాబాదుకు రెండేళ్ల క్రితం తరలించారు. దీంతో తెలంగాణ నుంచి ఏపీలో ఉన్న క్వారీలను సేఫ్టీ అధికారులు పర్యవేక్షిస్తుండటం జరుగుతోంది. ఈ విధంగా పర్యవేక్షణ జరుగుతుండటంతో క్వారీల్లో భద్రత డొల్లగా మారింది. గత కొన్నినెలల్లోనే బల్లికురవ, చీమకుర్తి పరిధిలోని గ్రానైట్ క్వారీల్లో మూడు ప్రమాదాలు చోటుచేసుకున్నా అధికారుల తీరులో మార్పురాలేదు. ఇప్పటికైనా హైదరాబాదుకు తరలించిన డీడీఎంఎస్ కార్యాలయాన్ని వెంటనే ఒంగోలుకు తరలించి క్వారీల్లో సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ అనునిత్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘనాయకులు, వలస కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు పోలీసుపరంగా చర్యలు:

● ఎస్పీ ఏఆర్ దామోదర్

గెలాక్సీ గ్రానైట్ క్వారీల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రమాదాల నివారణపై దృష్టిసారించారు.శనివారం సాయంత్రం చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసిన ఆయన చీకటి పడటంతో క్వారీని సందర్శించలేకపోయారు. ప్రమాద సంఘటనపై సమీక్ష జరిపారు. భవిష్యత్‌లో ప్రమాదాల నివారణకు పోలీస్ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సీఐ సుబ్బారావు,సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.

నూతన సాంకేతికతను విలేకరులు అందిపుచ్చుకోవాలి

ఎస్పీ దామోదర్
మొదలైన సీఆర్ మీడియా అకాడమీ పునశ్చరణ తరగతులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

మార్కాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత విలేకరులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని నాణ్యతతో కూడిన రిపోర్టింగ్ చేయాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో సీఆర్ మీడియా అకాడమీ, ఆంధ్రప్రదేశ్, ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా విలేకరులకు పునశ్చరణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ నేర వార్తల విషయంలో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయకుండా ఉండాలన్నారు. చిన్నపాటి విషయాలను కూడా పెద్దవిగా చూపడం వలన ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు అవుతుందన్నారు. వెనుకబడిన మార్కాపురం డివిజన్‌లో ఎన్నో రకాలైన మోసాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగాల వల ఆశకు చిక్కిన బాధితులు ఎంతోమంది ఉన్నారన్నారు. అలాంటి వారితోపాటు సైబర్‌మోసాలు, ఆర్థిక మోసాలకు గురయ్యేవారిని చైతన్యవంతులను చేయాలన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి, మత్తు పదార్థాల అనర్థాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాదే అన్నారు. సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడమే అకాడమీ లక్ష్యమన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను వక్రీకరించి మీడియా స్వేచ్ఛ కింద ఇష్టారీతిన వ్యవహరించడం ఉల్లంఘన అవుతుందన్నారు. కొన్ని మీడియా సంస్థలు ఈ విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. అది మంచి పద్ధతి కాదన్నారు. మరో అతిథి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ విలేకరులు శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటేనే ఏ రంగంలోనైనా రాణిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు మూడు అంశాలపై తొలిరోజు శిక్షణ ఇచ్చారు. క్రైమ్ రిపోర్టింగ్ గురించి ఆంధ్రజ్యోతి క్రైమ్ బ్యూరో ఎస్.రమేష్, గ్రామీణ వార్తలు, కథనాలు గురించి ఐజేయూ సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్, ఫ్యాక్ట్ చెక్ గురించి హన్స్ ఇండియా సీనియర్ రిపోర్టర్ ఎన్.నరేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, ఉదయ్ శాట్‌విజన్ ఎండీ సూర పరమేశ్వరరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఎ.సురేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వీ రమణ, కనకయ్య, ఎల్రక్టానిక్ మీడియా అధ్యక్షుడు వెంకటరావు, మార్కాపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి.మోహన్‌రెడ్డి, జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మున్సిపల్ సమావేశం

● సమయపాలన పాటించకపోవడంపై ప్రశ్నించిన టీడీపీ కౌన్సిలర్లు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

అద్దంకి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి మున్సిపల్ సమావేశం చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షన శనివారం మొక్కుబడిగా సాగింది. మొత్తం 9 అంశాల అజెండాతో ప్రారంభమైన సమావేశం పట్టుమని 9 నిమిషాలలోనే పూర్తయ్యింది. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన మున్సిపల్ సమావేశం సుమారు 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభం కావడంపై టీడీపీ 6వ వార్డు కౌన్సిలర్ కంపా రజనీ ప్రశ్నించారు. సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కౌన్సిలర్లు వేచి ఉండాలా..? అని ప్రశ్నించారు. అజెండాను ముందస్తుగా పంపించకుండా ను ఒకటి, రెండు రోజులు ముందు మా త్రమే ఇవ్వటం పట్ల వైసీపీ కౌన్సిలర్ లు 16,1 వార్డుల వైసీపీ కౌన్సిలర్లు రమణ, బాలులు ప్రశ్నించారు. ఎలాంటి అభివృద్ధి పనుల పై చర్చ జరగకుండానే మున్సిపల్ సమావేశం ముగిసింది. మేనేజర్ శ్రీదేవి, పలు శాఖల అధికారులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

ఏజీపీ రామకోటయ్యకు పలువురి అభినందన


ఏజీపీ బత్తుల రామకోటయ్యను అభినందిస్తున్న ముస్లిం నేతలు

అద్దంకి,ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): అద్దంకి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజిపి)గా నియమింప బడ్డ టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు బత్తుల రామకోటయ్య ను శనివారం పలువురు ముస్లిం నేతలు కలిసి అభినందించారు. అద్దంకి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, ముస్లిం సంక్షేమ సంఘం రా ష్ట్ర లీగల్ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ జబ్బార్, ఐటీడీపీ అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు డు షేక్ కరిముల్లా, షేక్ రసూల్,షేక్ మస్తాన్‌సాహేబ్ లతో పాటు పలువురు సంతమాగులూరు మండల ముస్లిం నేతలు రామకోటయ్య ను కలిసి అభినందించారు.

మోటుపల్లి తీరానికి వచ్చిన శ్రీకృష్ణుడి విగ్రహం


తీరానికి కొట్టుకొచ్చిన విగ్రహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రభాకర్‌రావు (ఇన్‌సెట్లో) కృష్ణుని విగ్రహం

చినగంజాం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా చినగంజాం మండలంలోని మోటుపల్లి సముద్ర తీర ప్రాంతానికి శ్రీకృష్ణుని రాతి విగ్రహం కొట్టుకొచ్చింది. శనివారం ఉదయం గణనాథులను నిమజ్జనం చేయడానికి సముద్రంలోనికి వెళ్లిన భక్తుల కాళ్లకు విగ్రహం తగిలింది. దానిని భక్తులు సముద్రపు ఒడ్డుకు చేర్చారు. తీర ప్రాంతానికి శ్రీకృష్ణుని విగ్రహం బయటకు వచ్చిన విషయం తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావుకు సమాచారం అందడంతో ఆయన వెళ్లి విగ్రహాన్ని పరిశీలించారు. చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్‌నాయుడు ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు మండలంలోని కనుపర్తి పురావస్తుశాఖ వారికి భద్రత, విచారణ నిమిత్తం పంపనున్నట్లు తెలిపారు. మోటుపల్లి గ్రామ రెవెన్యూ అధికారి పి.నాగరాజురెడ్డి ద్వారా శ్రీకృష్ణుని విగ్రహాన్ని పురావస్తుశాఖ వారికి అప్పగిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

సముద్రం నుంచి బయటకు వచ్చిన శ్రీకృష్ణుని విగ్రహం మూడు అడుగుల ఎత్తు ఉంది. తల పక్కన శంఖుచక్రాలు, చేతిలో పిల్లనగ్రోవి, విగ్రహం అడుగు భాగం కాళ్ల వద్ద ఇరువైపులా అమ్మవార్ల బొమ్మలు ఉన్నాయి. సముద్రపు ఒడ్డున పెట్టిన విగ్రహానికి భక్తులు పూజలు నిర్వహించారు.

డీఎస్సీలో.. సర్టిఫికెట్లు

(5వ పేజీ తరువాయి)

గుంటూరు జీజీహెచ్ వైద్యుల పరిశీలనలో వెలుగుచూసింది. కొంతమంది అభ్యర్థులు 70 శాతానికిపైగా వినికిడి సమస్య ఉన్నట్లు సర్టిఫికెట్లు తెచ్చుకున్నారు. వారికి అసలు వినికిడి సమస్య లేదని వైద్యులు ధృవీకరించారు దీంతో వైకల్యం కోటాలో టీచర్ పోస్టుకు ఎంపికైన సదరు అభ్యర్థుల సర్టిఫికెట్లను పూర్తిస్థాయిలో విచారించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. మరికొందరు కంటి సమస్యలు ఉన్నట్లు చూపి ఉద్యోగాలు పొందేందుకు ప్రయత్నించగా ప్రభుత్వ ఆస్పత్రిలో సామర్థ్య పరీక్షల్లో బోగస్ అని తేలింది. ఈ బోగస్ సర్టిఫికెట్ల విషయాలను రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లా అధికారులు సమాచారం ఇచ్చారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఒంగోలు నగరం బందరురోడ్డులోని శారదాబాలకు టీర్ సచివాలయంలో రండి టీ తాగుతూ మాట్లా డుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాయల ఉద్యోగులు తమ సమస్యలను సంఘం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సమస్యలను సంఘం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా తనవంతు కృషి చేస్తానని తెలిపా రు. అందువల్ల ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ప్రభాకర్, గోపీ, వినయ్, వెంకటేష్, సురేష్, స్వాతి, అబ్బయ్య, అర్చన, మీనా, తిరుపతయ్య, వినయ్, సరిత తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర సంఘం అధ్యక్షుడు సూ ర్యనారాయణ మాట్లాడిన అంశాలను ఉద్యోగుల దృష్టికి తీసుకెళ్లారు.

స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలి

● చదలవాడలో సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

నాగులుప్పలపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో తేళ్ల రవికుమా ర్ సూచించారు. చదల వాడ గ్రామంలో జరుగు తున్న స్వామిత్వ సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఖాళీ స్థలాలు, నివాస గృహాల వివరాలను కచ్చితత్వంగా సర్వేలో పొందుపరచాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై అవగాహన కల్పించారు. .ఇటీవల సదర మ్ పునఃపరిశీలన అనంతరం అనర్హత పొందిన దివ్యాంగులకు నోటీసులు జారీ చేశామని, నోటీసు అందుకొని అప్పీలు చేసుకొన్న వారికి యథావిధిగా పింఛను నగదు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సహాయకురాలు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. మర్రిపూడి గ్రంథాలయం!

● కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం
● తడిసిముద్దవుతున్న పుస్తక సంపద
● లోపలికి అడుగుపెట్టేందుకు జంకుతున్న పాఠకులు


శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం


దంతెలు విరిగి కూలేందుకు సిద్ధంగా ఉన్న పైకప్పు

మర్రిపూడి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు. విలువైన పుస్తక సంపద చారిత్రక సాక్ష్యాలకు ప్రతీకలు. ఎందరో నిరుద్యోగ యువకులకు విజ్ఞాన జ్యోతులు వెలిగించిన పురాతన గ్రంథాలయం నేడు శిథిలావస్థకు చేరింది. మండల కేంద్రమైన మర్రిపూడిలో 65 ఏళ్ల క్రితం ఆనాటి గ్రామ పెద్దలు ముందుచూపుతో యువతి, యువకులకు విజ్ఞాన కాంతులు పంచాలనే ఉద్దేశంతో నెహ్రూ పుస్తక బాండా గారాన్ని ఏర్పాటు చేశారు. అత్యంత విలువైన పుస్తక సంపదను సేకరించి భద్రపరిచారు. విలువైన టేకు కల పతో బీరువాల్లో భద్రపరిచారు. ఎన్నో పురాతన ఇతిహా సాలు సాంఘిక నవలలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది ంచే సంచికలను భద్రపరిచారు. గ్రామానికి చెందిన వం దలాది మంది నిరుద్యోగ యువకులు ఈ అవకావాన్ని అందిపుచ్చుకొని పలు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ ప్రభుత్వం ఏ ర్పడిన తరువాత తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాల ను ప్రతి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. అప్పట్లో గ్రామ పెద్దలు నెహ్రూ పుస్తక బాండాగారానికి సంబం ,ధించిన సొంత భవనాన్ని విలువైన పుస్తక సంపదను ఖరీదైన టేకు ఫర్నీచర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థకు అ ప్పగించారు. గత 40 ఏళ్లుగా తెలుగు విజ్ఞాన సమాచా ర కేంద్రం 60 ఏళ్ల క్రితం నిర్మించిన పురాతన భవనం లోనే కొనసాగుతోంది. దివంగత మాజీ మంత్రి దామచ ర్ల ఆంజనేయులు హయాంలో భవనాన్ని ఆధునికీకరించారు. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో భవనం పైకప్పు, దంతెలు పూర్తిగా విరిగిపోయాయి. పైకప్పుకు వేసిన నాపరాళ్లు మొతకబారి ముక్కలై పాఠకులపై పడుతున్నాయి. దీంతో అడపాదడపా వచ్చే పాఠకులు సైతం గ్రంథాలయం లోపలికి రావాలంటే భయపడిపోతున్నారు. వరండాలోనే కాలక్షేపం చేసి వెళుతున్నారు. కొద్దిపాటి వర్షానికే వర్షపు నీరు భవనంలోకి చేరుతుంది. దీంతో విలువైన పుస్తక సామగ్రి తడిసి పాడైపోతోంది. ఇప్పటికే వందలాది పుస్తకాలు చెదలుపట్టి పాడైపోయాయి. కనీసం పైకప్పు తొలగించి పాతగోడల పైనే శ్లాబు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎన్నోరోజుల నుంచి కోరుతున్నారు. ఆరు నెలల క్రితం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు గ్రంథాలయం దుస్థితిని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన రూ.3 లక్షలతో పైకప్పు శ్లాబు వేసేందుకు మండల పరిషత్ సాధారణ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో ఏక్షణమైనా గ్రంథాలయ భవనం కూలిపోయో ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

అవీ..ఇవీ..

పైపులైను నిర్మాణంపై అభ్యంతరాలు



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దళితులు

ఇంకొల్లు, ఆగస్టు 30, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు మండలంలోని కట్టావారిపాలెం, నల్లతోటివారిపాలెం గ్రామాలలోని రామయ్యకుంట నుంచి ఓ కోల్డ్‌స్టోరేజి యాజమాన్యం పైపులైను తమ భూములలో నుంచి వేస్తున్నారని అభ్యంతరాలు తెలుపుతూ తహసీల్దారు శ్రీనివాస్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా కుంటలో నుంచి నీటిని వినియోగించేందుకు పైపులైన్ల నిర్మాణానికి తమ భూములలో తవ్వుతున్నారని రెండు గ్రామాల దళితులు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామం పక్కన మరో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిన ద్వారా కాలుష్యం పెరిగి పంటలకు, ప్రజలకు నష్టం జరుగుతుందని వాపోయారు. వీటి పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, నలతోటి భానుప్రసాద్, పిచ్చయ్య, జాన్సన్, లాజరు, రమేష్, సింగయ్య, చంద్రశేఖర్, సుందరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంచాలి

మార్టూరు, ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచేవిధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈవో వస్రాంనాయక్ అన్నారు. శనివారం మండలంలో మార్టూరు, ద్రోణాదుల, వలపర్ల, కోలలపూడిలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ కాంపెక్స్ సమావేశాలకు నోడల్ అధికారులుగా ఎంఈవోలు వస్రాంనాయక్, కే.ప్రేమలతలు, అదేవిదంగా బి చలపతి, ఎ.శ్రీనివాసరావులు వ్యవహరించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులపట్ల పాటించవలసిన విధానాలను నోడల్ అధికారులు వారికి సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు రమేష్‌బాబు, రామారావు, శ్రీనివాసరావు, తిరుపతమ్మలు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో దిగుబడులు మెండు



రైతులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

పందిళ్లపల్లి (చీరాల), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయంలో విత్తనశుద్ధి కషాయాలతో దిగుబడులు మెండుగా ఉంటాయని ప్రిపేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. శనివారం వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో చీరాల, చినగంజాం, వేటపాలెం మండలాలకు చెందిన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆకులు, వేర్లు, కాండం నుంచి తయారు చేసిన కషాయాల విధివిధానాల పట్ల అవగాహన కల్పించారు. విత్తనశుద్ధి, కార్బన్ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సంస్థ సమన్వయకర్త రవిచంద్ర, ఆశ, కమ్యూనిటీ హెల్త్ సిబ్బంది శ్రీలేఖ, పావని, నాగజ్యోతి, మెర్సీ, హెబ్సిబా, చెన్నై బృందం కార్తీక, కవిప్రీత, రైతులు పాల్గొన్నారు.

పత్తిసాగులో మెళకువలు పాటించాలి



పత్తిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రాజేష్ చౌదరి, ఏడీఏ సుదర్శనరాజు

మార్టూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సమగ్ర యజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా గులాబిరంగు పురుగును కట్టడి చేయవచ్చునని లాంఫామ్ శాస్త్రవేత్త ఎల్.రాజేష్‌చౌదరి అన్నారు. శనివారం మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఆత్మ ప్రకాశం వారి సౌజన్యంతో వివిధ రకాల పంటల సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏవో లావణ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శాస్త్రవేత్త రాజేష్ చౌదరి రైతులతో మాట్లాడుతూ కేవలం పురుగుమందులతో మనం కీటకాలను అరికట్టలేమన్నారు. పత్తి చుట్టూ రెండు వరుసల జొన్న సజ్జ లేదా మొక్కజొన్న పంటలు దడిపంటలుగా నాటుకోవాలన్నారు. ఏడీఏ సుదర్శనరాజు మాట్లాడుతూ పొగాకుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, శనగ, అపరాలును సాగుచేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రత్తి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎంటీఎల్ రాజశేఖర్, ఎంపీఈవో గుణశేఖర్ ఆత్మ ఏటీఎం అక్షర తదితరులు పాల్గొన్నారు.

ఆ ప్రచారంతో కమిటీకి సంబంధం లేదు

అద్దంకి, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): శింగరకొండ కాకతీయ కమ్మ సత్రం సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పిన్నింటి గోపీకృష్ణ అనే వ్యక్తి ప్రచారం నిర్వహించాడు. ఆటోలలో మైకుల ద్వారా ప్రచారం చేయడంపై కమ్మసత్రం కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆదివారం ప్రకటించిన సమావేశానికి కమ్మ సత్రం కార్యవర్గానికి ఎలాంటి సంబంధం లేదని కమిటీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సత్రంలో కమిటీ నిబంధనలకు విరుద్ధంగా సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రెండు విభిన్న ప్రకటనలపై సభ్యులు ఒకింత గందరగోళానికి గురవుతున్నారు.

మహిళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- స్త్రీశక్తి విజయంపై హర్షం
- డ్వాక్రా సభ్యులకు రుణాల చెక్కు అందజేత



చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో స్త్రీశక్తి విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో హామీని నెరవేర్చేందుకు నెలకు ప్రభుత్వానికి రూ.162 కోట్ల భారం పడుతున్నప్పటికీ ఈ నెల 15 నుంచి మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం ప్రారంభించిందన్నారు. అంతేగాకుండా తల్లికి వందనం అంటూ బిడ్డల భవిష్యత్తు బంగారం కావాలనే ఉద్దేశ్యంతో వారి ఖాతాలో డబ్బులు జమచేసిందన్నారు. అదేవిధంగా దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 3 ఎల్పీజీ సిలిండర్లను అందచేసిన ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమన్నారు. తరువాత మహిళలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 77 స్వయం సహాయక సంఘాలకు రూ.11.25కోట్ల విలువైన చెక్కును గ్రూపు మహిళలకు ఎమ్మెల్యే ఏలూరి అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జరుగుల సంధ్య, జయమ్మ, బత్తుల కృష్ణవేణి, ఉప్పుటూరు రమాదేవి, కర్రీ నాగేంద్రమ్మ, శారద, వనజ, పద్మావతి, రావిపాటి సంధ్య,జంపని రాద, పలువురు మహిళలు భారీగా ఈ సదస్సుకు తరలివచ్చారు.

వారంలో పొగాకు రైతుల ఖాతాలలో నగదు జమ

పొగాకు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే రూ.55 కోట్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రైతులఖాతాలలో వారం రోజులలో ఈ డబ్బులు జమ చేస్తారని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. ఆయన శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ, పీఏసీఎస్, డీసీలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా పొగాకు కొనుగోలు చేపట్టామని, ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందన్నారు. 2029 లో కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవిధంగా రైతులకు వెన్నుదన్నుగా నిలబడి పనిచేయాలన్నారు. అంతేగాకుండా రూ.100 కోట్లతో గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సొసైటీ చైర్మన్లు, సభ్యులను, మార్కెట్ కమిటి అధ్యక్షులను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ గుంజి వెంకట్రావు, సొసైటీ చైర్మన్లు కంభంపాటి హనుమంతరావు, తాటి నాగార్జున, గొట్టిపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 105 మంది లబ్దిదారులకు రూ.61,12,746లను చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందచేశారు.

పేదలు, కూలీల కోసమే అన్న క్యాంటీన్ ఏర్పాటు

మార్టూరు: రాష్ట్రంలో పేదలు, కూలీలు, కార్మికులు ఆకలి తీర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటిన్లను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. శనివారం ఉదయం మార్టూరులో నాగరాజుపల్లి కూడలి వద్ద రూ.61 లక్షలు నిధులతో మంజూరైన అన్న క్యాంటీన్ భవననిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మార్టూరు పట్టణంలో అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీలైనంత త్వరగా క్యాంటిన్‌ను పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు మహాలక్ష్మమ్మ అమ్మ వారిని దర్శించుకొని కొబ్బరికాయ కొట్టి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం మార్టూరు గ్రామంలో తూర్పుబజారున,పడమర బజారున ఏర్పాటుచేసిన వినాయకుని మండపాల వద్ద వినాయకుని విగ్రహాన్ని దర్శించుకొని, స్వామి వారిఆశీస్సులను అందుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, పార్టీనాయకులు షేక్ రజాక్, కామినేని జనార్దన్, కమ్మ శివనాగేశ్వరరావు, తేలప్రోలు సాంబశివరావు, తాటి నాగేశ్వరరావు, పోపూరి శ్రీనివాసరావు, కాకోలు వెంకటేశ్వర్లు, గొట్టిపాటి వెంకట్రావు, సకల ఆంజనేయులు, పోలూరి సింగయ్య, మిన్నెకంటి రవికుమార్, జంపని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం విజయవంతం కావడంపై ర్యాలీ

చీరాలలో ఘనంగా విజయోత్సవం



ర్యాలీలో పాల్గొన్న మహిళలు, టీడీపీ నాయకులు

చీరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అయినట్లు టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ అన్నారు. ఇటీవల స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం విజయంవంతం నేపథ్యంలో పట్టణంలో మహేంద్రనాధ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమై గడియార స్తంభం వరకు సాగిన ఈ ర్యాలీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలు అమలు చేసే క్రమంలో ఎక్కడా కూడా వెనుకడుగు వేయలేదన్నారు. ఒకవైపు గత ప్రభుత్వంతో అన్ని రంగాలు కుదేలై రాష్ట్రం సంక్షోభంలోకి చేరిందన్నారు. అవాంతరాలు ఎన్ని ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలు గ్రాండ్ సక్సెస్ చేసినట్లు వివరించారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కొండయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మహిళలు కోలాటం నిర్వహించారు. అంతకుమందు నియోజకవర్గంలోని నవ రాత్రులు సందర్భంగా వినాయకుని మండపాల వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడియారస్తంభం ఏర్పాటుకు ప్రణాళిక



స్తంభం ఏర్పాటుపై సర్వే చేస్తున్న అధికారులు, సూచనలిస్తున్న చైర్మన్

చీరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గడియార స్తంభం ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ప్రణాళిక చేపట్టారు. పురపాలక అధికారులతో పట్టణంలో స్థలానికి సంబంధించి సర్వే నిర్వహించారు. చీరాల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు, పర్యాటకులకు స్పష్టమైన మార్గంగా కనిపించే గడియార స్తంభాన్ని, గతంలో పలు కారణాల నేపథ్యంలో అప్పటి పాలకులు తొలగించారు. అయితే పునర్నిర్మించేందుకు ఎవ్వరూ సాహసించలేదు. చాలాకాలంగా గడియార స్తంభం కూడలిలో అసలు ఆనవాళ్లు లేకపోవడంపై పలు విమర్శలు వచ్చాయి. అయితే ప్రజాకూటమి ప్రభుత్వంలో యథాస్థానంలో గడియారస్తంభాన్ని నిర్మించేందుకు పాలకులు అడుగులు వేశారు. ఈ నేపథ్యంలోనే శనివారం చైర్మన్ మున్సిపల్ అధికారులతో సర్వే చేపట్టారు. అనంతరం నిర్మాణానికి సంబంధించి అంచనాలు, డిజైన్‌లు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ మొదటి వారం నాటికి పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఆయన వెంట టీపీవో శ్రీనివాసులు, టౌన్ సర్వేయర్ గోపీ, తదతర సిబ్బంది ఉన్నారు.

నిమజ్జన సందడి మొదలు



పొట్టిసుబ్బయ్యపాలెం తీరంలో నిమజ్జనం చేస్తున్న భక్తులు

జాండ్రపేట(చీరాల), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : నవరాత్రులు సందర్భంగా గణనాథుని నిమజ్జనాలు ఊపకందుకున్నాయి. నియోజకవర్గంలో పెద్దఎత్తున వినాయకుని మండపాలు ఏర్పాటయ్యాయి. ఈక్రమంలో భక్తులు అంగరంగం వైభవంగా ర్యాలీలు చేస్తూ, బొజ్జ గణపయ్యను స్మరిస్తు నిమజ్జనాలు చేస్తున్నారు. మండల పరిధిలోని జాండ్రపేటలో సీనియర్ టీడీపీ నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం కమిటీ ప్రతినిధులు శనివారం భారీ ఊరేగింపు చేశారు. అనంతరం వేటపాలెం పరిధిలోని పొట్టిసుబ్బయ్యపాలెం వద్ద నిమజ్జనం చేశారు. సుఖశాంతులు వర్ధిల్లాలని గణపతిని కోరుకున్నారు.

మార్టూరులో నిమజ్జనాల సందడి

మార్టూరు : మండపాల నుంచి వినాయకుని విగ్రహాలను నిమజ్జనాలకు తరలించే క్రమంలో శనివారం మార్టూరులో భక్తుల సందడి మొదలైంది. మార్టూరులో నాగరాజుపల్లి రోడ్డులోని సాయిమల్లికార్జున అపార్ట్‌మెంట్ నుంచి ప్రత్యేక వాహనంలో బయలుదేరిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమానికి మహిళలు, యువకులు ప్రత్యేక అలంకరణ వస్త్రాలతో ఊరేగింపుగా నిమజ్జనానికి బయలుదేరారు. అదేవిధంగా విద్యానగర్ నుంచి వివిధ వీధులలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను ట్రాక్టరుపై ఊరేగిస్తూ నిమజ్జనాలకు తీసుకువెళ్లారు. కొంతమంది బొల్లాపల్లి సాగర్ కాలువలో నిమజ్జనం చేయగా, మరికొంతమంది వాగులోని చెక్ డ్యాంలో నిమజ్జనం చేశారు. దాదాపుగా పట్టణంలో ఐదుకు పైగా వినాయకుని విగ్రహాలను నిమజ్జనాలకు భక్తులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఊరేగింపులు, తప్పెట్లు, తాళాలు, డప్పులతో వీ ధులు కోలాహలంగా మారాయి. దారి పొడవునా వారు ప్ర సాదాలను పంపిణీ చేశారు.



నాగరాజుపల్లెలో నిమజ్జనానికి బయలుదేరుతున్న వినాయకుడు

వైభవంగా వినాయక నిమజ్జనాలు

మేదరమెట్ల : వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మండలంలోని పలు గ్రామాలల్లో మూడు రోజులు పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్నారు. పలు చోట్ల అన్నదానాలు, భారీఎత్తున ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, నిమజ్జన యాత్రలు చేస్తున్నారు. మండలం మొత్తం మీదగా 45 పైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. మేదరమెట్ల కూడలి లో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన విగ్రహం నిమజ్జనం సందర్భంగా మహిళలు కోలాటం నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నిమజ్జనానికి తరలారు.

స్వామిత్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి



సర్వేను పరిశీలిస్తున్న ప్రభాకరరావు

బల్లికురవ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు కోరారు. శనివారం బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డీపీవో సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో సర్వే నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తి అయితే ప్రజలకు ఎంతో ఉపయెగమన్నారు. ప్రజల ఆస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా వారికి హక్కులు కలుగుతాయన్నారు. 11 గ్రామాలలో ఈసర్వే చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. మిగిలిన గ్రామాలలో కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు. పరిశీలనలో ఎంపీడీవో కుసుమకుమారి, పలు గ్రామాల పంచాయతీ కార్యర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కంటి విషయంలో జాగ్రత్త అవసరం : డాక్టర్ చరిత



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చరిత

పంగులూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ప్రతివ్యక్తి కంటి సంరక్షణ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని శంకర్ కంటివైద్యశాల నేత్రవైద్య నిపుణులు డాక్టర్ చరిత అన్నారు. పంగులూరు రోటరీక్లబ్ ప్రాంగణంలో శనివారం రోటరీక్లబ్, శంకర్ కంటివైద్యశాల పెదకాకానివారు సంయుక్తంగా నిర్వహించిన ఉచితనేత్ర వైద్యశిబిరాన్ని రోటరీక్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ ప్రారంభించారు. పంగులూరు పరిసర గ్రామాల నుంచి వచ్చిన 104 మంది రోగులకు కంటిపరీక్షలు నిర్వహించారు. వీరిలో 88 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ నెల 31న 88 మందికి శంకర్ కంటివైద్యశాల నందు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వీరనారాయణ తెలిపారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి రాయిణి రామారావు, చిలుకూరి వీరరాఘవయ్య, తాటి సుబ్బారావు, కాలేషావలి, పేర్ని వీరనారాయణ, బీవీ.రామారావు, డాక్టర్ బండారు రమేష్, గుర్రం ఆంజనేయులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

చీరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : ఇంటి సరిహద్దుల వివాదమై వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని విఠల్‌నగర్‌కు చెందిన జడ విక్రమ్, పిడతల శ్యామ్ వరుసకు బంధువులు. అయితే వీరికి ఇంటి సరిహద్దు వివాదంలో గొడవులున్నాయి. దీనిపై పలుమార్లు వివాదాలు తలెత్తాయి. ఈక్రమంలోనే ఇటీవల శ్యామ్ తన కుమారుడు ఎడ్విన్, భార్యతో కలిసి తీవ్రంగా దాడిచేయగా విక్రమ్ చేయి విరిగి గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో నమోదైన కేసులో ముగ్గురిని శనివారం అరెస్ట్ చేసి పోలీసులు విచారిస్తున్నారు.

7న ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం మూత

అద్దంకి, ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాన్ని సెప్టెంబరు 7న మధ్యాహ్నం 12-30 గంటలకు మహానివేదన అనంతరం మూసి వేయినున్నట్లు ఈవో తిమ్మానాయుడు తెలిపారు. 8న సోమవారం ఆలయశుద్ధి సంప్రోక్షణ అనంతరం ఉదయం 8-30 గంటలకు దేవాలయం తిరిగి తెరవనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత



ప్రింటర్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయురాలు

బల్లికురవ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పుమాగులూరు ఉన్నత పాఠ శాలలో పనిచేసి బదిలీ పై వేరే పాఠశాలకు వెళ్లిన అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయు రాలు కక్కెర రామ తులశమ్మ శనివారం విద్యార్థులకు ఉపయెగపడేలా ప్రింటర్‌ను అందజేశారు. సుమారు రూ. 20 వేల విలువైన ప్రింటర్‌ను పాఠశాలకు అందజేయడం అభినందనీయమని హెచ్ఎం ఇస్మాయల్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద ఘటనపై కేసు నమోదు

బల్లికురవ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లాయపాలెం సమీపంలో శుక్రవారం రాత్రి సుబాబుల్ ట్రాక్టర్‌ను లారీ ఢీకొన్న ఘటనపై శనివారం వైద్యశాల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు. బల్లికురవ ఎస్సీ కాలనీకి చెందిన నలుగురు కూలీలు సుబాబుల్ కొట్టేందుకు వెళ్లి ట్రాక్టర్‌పై వస్తుండగా వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో కూలి జొన్నలగడ్డ మేరమ్మ (55) మృతి చెందగా మరో ముగ్గురు కూలీలు గాయపడ్డారని కూలీ మృతికి కారణమైన లారీ డ్రైవర్ రాజేష్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న జయసింహ

అద్దంకిటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల రాకుండా ఆయా వార్డులలో ఆరోగ్య సిబ్బంది అందరూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ గొట్టిపాటి జయసింహ సూచించారు. శనివారం గాజులపాలెం యూపీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమల వలన వచ్చే డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. శానిటేషన్ చేసుకునే విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కలుషిత నీరు, ఆహారం వలన వచ్చే టైఫాయిడ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెండు రోజులకు మించి జ్వరము ఉంటే స్థానిక వైద్యశాలలో రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరల వినియోగం, కిటికీలకు, తలుపులకు మెస్‌లు, ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వైపీ కళాశాలకు వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

చీరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక వైపీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు విశ్రాంత ఉపాధ్యాయులు పణిదపు శివాంజనేయ ప్రసాద్ వాటర్ డిస్పెన్సర్ బహూకరించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.మురళీ మాట్లాడుతూ కళాశాలకు తోడ్పాటు అభినందనీయమన్నారు. దాతలు 2003లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు.